తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఎల్ ఐసీ ఊపిరి తీసేస్తారా..?

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి)లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)లకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వజూపుతుంది. ఇదే జరిగితే, సంస్థ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) లో విదేశీ పెట్టుబడిదారులు కూడా పాల్గొనే వీలు కలుగుతుంది. ఎల్ఐసిలో ఎఫ్‌డిఐ అనుమతికి సంబంధించిన ప్రతిపాదనపై ఆర్థిక సేవల విభాగం, పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపమ్) గతంలో చర్చలు కూడా జరిపాయి. ఎల్ఐసిలో ఎక్కువ వాటాను ఒకటే విదేశీ పెట్టుబడి సంస్థ కొనుగోలు చేసేలా వీలు కల్పించడమే ఈ చర్చల సారాంశం.ఇప్పటికే దేశీయ బీమా రంగంలో 74 శాతం వరకు ఎఫ్‌డిఐకి నేరుగా అనుమతి ఉంది. కానీ ఈ నిబంధన ఎల్ఐసికి వర్తించదు. ఎందుకంటే ప్రజల చిన్న మొత్తాల పొదుపును ప్రీమియంల రూపంలో సమీకరించి, తద్వారా దేశ సర్వతోముఖాభివద్ధికి తోడ్పడే లక్ష్యంతో ఎల్ఐసిని పార్లమెంటు చట్టం ద్వారా 1956లో ఏర్పరిచారు కాబట్టి. అలాంటి ఎల్ఐసిలోకి ఎఫ్‌డిఐలను అనుమతిస్తే అతి పెద్ద విదేశీ పెన్షన్ ఫండ్‌లు, బీమా సంస్థలు దేశంలోనే అతి పెద్ద ఐపిఒగా భావిస్తున్న ఎల్ఐసి పబ్లిక్ ఇష్యూలో పాల్గొనే వీలుంటుంది.ఇది దేశ ప్రజలకు ప్రమాదకరమైనప్పటికీ బీమా రంగ ప్రభుత్వ దిగ్గజం ఎల్ఐసిలో వాటాలను విక్రయించడానికే వాణిజ్యం, పరిశ్రమల శాఖ ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) విధానాల సవరణకు నడుం బిగించింది. బీమా రంగానికి చెందిన ప్రస్తుత విధానాలు ఎల్ఐసి డిజిన్వెస్ట్‌మెంట్‌కు అనుమతించవని, దీంతో మార్గదర్శకాలను సవరించాల్సిందేనని, వెరసి ఎఫ్‌డిఐ విధానాలు మరింత సరళీకరించి వీలైనంత త్వరగా సవరించిన విధానాలను ప్రకటిస్తామని పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డిపిఐఐటి) కార్యదర్శి అనురాగ్ జైన్ ప్రకటించారు.ఎల్ఐసి ప్రత్యేక చట్టంలో విదేశీ పెట్టుబడులకు అవకాశం లేదు కాబట్టే ఐపిఒను పూర్తి చేసి దాని ద్వారా నిధుల సేకరణతో ఎల్ఐసిలో వాటాలు ఉపసంహరించుకోవాలనేదే కేంద్రం ఎత్తుగడ. అందుకోసమే ఎల్ఐసి చట్టానికి సవరణలు తీసుకొచ్చే ప్రక్రియను మొదలు పెడుతున్నాయి. ప్రస్తుతం ఎల్ఐసి చట్టం ప్రకారం దేశీయ ఇన్వెస్టర్లు మాత్రమే ఆ సంస్థలో వాటాల కొనుగోలుకు నిబంధనలు పర్మిట్ చేస్తున్నాయి. బీమా రంగంలో 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)లకు అనుమతులు ఉన్నా ఎల్ఐసికి ఈ నిబంధనలు వర్తించవు గాబట్టి ఇన్వెస్టర్లను అనుమతించడానికే ఎల్ఐసి చట్టానికి సవరణలు తీసుకొస్తున్నారు. ఇలా ఎల్ఐసి చట్టాన్ని సరళతరం చేస్తే విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టొచ్చు. ప్రస్తుతం ఉన్న ఎఫ్‌డిఐ పాలసీ ప్రకారం దేశీయ బీమా రంగంలో నేరుగా 74 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తారు.అయితే ప్రత్యేక చట్టం కింద ఎల్ఐసి ఉన్నందున ఈ నిబంధనలు దానికి వర్తించవు. ఈ నేపథ్యంలోనే దేశ చరిత్రలోనే అతి పెద్దది కానున్న ఎల్ఐసి ఐపిఒ ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వ శాఖలు చురుగ్గా చర్యలు చేపట్టి జయప్రదంగా ఎల్ఐసి ఐపిఒ ముగియడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఎల్ఐసిని లిస్టింగ్ చేసే ప్రక్రియలో భాగంగా ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న దీపంకు సలహాదారులుగా డెలాయిట్ కంపెనీ, ఎస్‌బిఐ కాప్స్ కంపెనీలను నియమించింది. ఎల్ఐసి నిజ విలువ మదింపు చేయడానికంటూ మిల్లిమాన్ కంపెనీని కూడా నియమించింది. అంతిమంగా ఎల్ఐసిలో వాటాలు అమ్మి ఆర్థిక లోటును పూడ్చుకునే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. అయితే ఇక్కడ మనం ఆలోచించాల్సిన విషయమేమంటే మన దేశ బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని పెంచాల్సిన అవసరం ఏమాత్రం లేదు. ఎందుకంటే ఐఆర్‌డిఎ చట్టం–1999 ద్వారా బీమా రంగంలో 26 శాతం విదేశీ ఈక్విటీని అనుమతించారు. తదనంతరం ఎఫ్‌డిఐ పరిమితిని 2015 సంవత్సరంలో 26 శాతం నుంచి 49 శాతానికి పెంచారు. ఇప్పుడు ఈ పరిమితిని 49 నుండి 74 శాతానికి పెంచి బీమా సంస్థలలో కూడా విదేశీ యాజమాన్యాన్ని అనుమతించాలనేదే కేంద్ర ప్రభుత్వ నాటకం.మన దేశ బీమా రంగంలోకి ప్రవేశించిన పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల విస్తరణ కోసం దేశం వెలుపల భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కొన్ని కార్పొరేట్ బీమా సంస్థలు ఇప్పటికే స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయ్యి, మార్కెట్ల ద్వారా మూలధనాన్ని సమీకరించే స్థితిలోనే ఉన్నాయి. కనుక దేశీయ బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల అవసరమే లేదు. ఒకవేళ బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడులను ఎక్కువగా అనుమతిస్తే అవి దేశీయ పొదుపుపై పట్టు, నియంత్రణ సాధిస్తాయి. గతంలో ప్రపంచ వ్యాప్త అనుభవాలను బట్టి చూస్తే విదేశీ పెట్టుబడులు, దేశీయ పొదుపుకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని నిరూపితమైంది. ఇప్పటికే 49 శాతం పరిమితితో ఉండాల్సిన విదేశీ పెట్టుబడులు జీవిత బీమాలో 35.36 శాతం, సాధారణ బీమాలో 23.66 శాతంగా మాత్రమే ఉన్నాయి.అందువల్ల బీమా పరిశ్రమలో విదేశీ పెట్టుబడులను 49 శాతం నుంచి 74 శాతానికి పెంచడానికి ఎటువంటి హేతుబద్ధత లేదు. గత ఇరవై సంవత్సరాల కాలంలో ఇప్పటి దాకా ఎఫ్‌డిఐ ల ద్వారా దేశ బీమా రంగంలోకి వచ్చిన రూ. 10 వేల కోట్ల పెట్టుబడులలో అధిక భాగం స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికే ఉపయోగించారు తప్ప దేశంలో మౌలిక వసతుల కల్పన కోసం ఏ మాత్రమూ ఉపయోగపడలేదు. ఇప్పటి వరకూ లిస్టింగ్ అయిన ప్రైవేటు బీమా కంపెనీల బ్యాలెన్స్ షీట్లు చూస్తే, దేశ నిర్మాణం, మౌలిక వనరుల ప్రయోజనాల కోసం అవి పెట్టిన పెట్టుబడులు నామమాత్రమే అని అర్థం అవుతుంది. కాబట్టి బీమా రంగంలో ఎఫ్‌డిఐలను పెంచడం, విదేశీ యాజమాన్యాన్ని అనుమతించడం లాంటి నిర్ణయాలన్నీ భారతదేశంలోని ప్రజల విలువైన పొదుపును విదేశీ శక్తుల చేతికి అప్పగించడమే అవుతుంది. ఇక్కడ మరో ప్రమాదకరమేంటంటే ఎల్ఐసిలో వాటాల అమ్మకం పేరుతో ప్రభుత్వ పెట్టుబడుల్ని ఉపసంహరించడమంటే అది ప్రైవేటీకరణ దిశగా వేస్తున్న తొలి అడుగే.ప్రజల సొమ్ము ప్రజల సంక్షేమానికే అనే లక్ష్యంతో నాటి నుండి నేటి వరకు విజయవంతంగా ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న ఎల్ఐసి ఒక పారదర్శక సంస్థ. ఇది ప్రతి నెలా రెగ్యులేటర్ ఐఆర్‌డిఎ కి తన పని తీరు నివేదికలను సమర్పించి పార్లమెంట్ పరిశీలనకు తన జమ, ఖర్చులు, ఎకౌంట్ పుస్తకాలను పెడుతుంది. మరి ఇంత పారదర్శకంగా ఈ సంస్థ పని చేస్తున్నప్పుడు ఇంకేం పారదర్శకత కావాలి? భారత ఆర్థిక వ్యవస్థలో ప్రతి సంవత్సరం రూ. 3.5 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్లు వరకు నిధులను పెట్టుబడులుగా పెట్టగల ఎల్ఐసి సంస్థకు నిధుల కోసం మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి లేదు. ఎల్ఐసిలో వాటాలను అమ్మే అవసరం లేకుండానే, ఆ లక్ష్యాన్ని మించి మరీ నిధులు సమకూరే అవకాశం ఉంది. ఐఆర్‌డిఎఐ నిబంధనల ప్రకారం ఉండాల్సిన సాల్వెన్సీ మార్జిన్ నిధులు, ఎల్ఐసి వద్ద సుమారు లక్షన్నర కోట్ల రూపాయల వరకు ఉన్నాయి.కాబట్టి ఒక్క శాతం వాటా కూడా అమ్మాల్సిన అవసరమే లేదు. పాలసీదారులకు భారంగా మారిన 18 శాతం జిఎస్‌టిని వెంటనే తొలగించాలి.

# మాట ఇస్తున్నా... తప్పేది లేదు

- పాలేరుకి ఆరు గ్యారెంటీలు...!
- ఎమ్మెల్యే అయిన ఏడాదిలోనే అమలు చేసి చూపిస్తా
- పరిపాలన–మౌలిక సదుపాయాలు, విద్య–యువత, వైద్యం
- వ్యవసాయం, సంక్షేమం, పర్యావరణం సమస్యల పరిష్కారానికి కృషి
- నేలకొండపల్లి మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి





పాలేరు నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 30 (తీన్మార్ న్యూస్): మీకు తెలుసు గత పదేళ్లుగా నన్ను చూస్తూ వస్తున్నారు. నేను మాట ఇచ్చానంటే అది చేసి చూపిస్తా... అందుకోసం ఎక్కడిదాకా అయినా వెళ్తా...! మీ సాక్షిగా చెబుతున్నా పాలేరు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న నన్ను గెలిపించండి... మీ దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలోనూ అధికారంలోకి రాబోతుంది... అధికార పార్టీ ఎమ్మెల్యేగా నేను గెలిచిన ఏడాదిలోనే పాలేరు నియోజకవర్గానికి ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తా...ఇది పాలేరు నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు తన స్పష్టమైన హామీ అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని ఆచర్ల గూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కోరట్ల గూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, శంకరగిరి తండా, ముఠాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానికులు పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. ప్రచార రథంపై అభివాదం చేసుకుంటూ ఓట్లను అభ్యర్థిస్తూ తన పర్యటనను కొనసాగించారు. ఈ సందర్భంగా పాలేరుకి ఆరు గ్యారెంటీల హామీ పోస్టర్ను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే పాలేరు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలోని ప్రధానమైన ఆరు గ్యారెంటీలను పరిష్కారిస్తానని హామీ ఇస్తున్నాను. అందులో ప్రధానంగా మొదటిది పరిపాలన మౌలిక సదుపాయాల్లో భాగంగా ఆర్సీసీ వాల్ నిర్మాణం, మున్నేరు వరదలకు శాశ్వత పరిష్కారం, రూరల్ మండలంలో లేఔట్ల క్రమబద్ధీకరణ, పాలేరులో కొత్త బస్ టెర్మినల్, బచ్చోడు, బీరోలు, బంగ్లా రూట్ వంటి బస్ సర్వీసులు పునరుద్ధరణ చేయిస్తా. ఇక రెండోది విద్య–యువత విషయానికొస్తే ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు, ఇంటర్, డిగ్రీ పాస్ అయిన అర్హులైన యువతకు ప్రతి ఏటా జాబ్ మేళ, మత్స్య పరిశోధన కేంద్రంకు కావాల్సిన శిక్షణ గదులు, ఆడిటోరియం నిర్మాణం, ప్రతి మండలంలో యువత కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్కు స్టడీ సర్కిల్స్ ఏర్పాటు, పాలేరు ప్రజలకు అందుబాటులోకి డిగ్రీ కాలేజీని తీసుకొస్తా. మూడో హామీ వైద్యంకు సంబంధించి అధ్వాన్యంగా ఉన్న ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రులను 50 పడకల ఆసుపత్రులుగా మార్పు చేయిస్తా, తండాలకు కూసుమంచి, తిరుమలాయపాలెం మండల కేంద్రాలుగా డెడికేటెడ్ అంబులెన్సు సర్వీస్ ఏర్పాటు చేయిస్తా. వ్యవసాయానికి సంబంధించిన నాలుగో హామీలో భాగంగా సీతారామ ప్రాజెక్టు, కెనాల్ పనులు పూర్తి చేసి తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలల్లో ఆయకట్టు విస్తరణ, పూర్తిస్థాయిలో మద్దులపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి, పాలేరు చేపల ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన చేస్తానని మాట ఇస్తున్నా. ఐదో హామీ సంక్షేమం కార్యక్రమంలో భాగంగా కేవలం శంకుస్థాపనతో నిలిచిపోయిన ఎస్సీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి. బీసీ, ఎస్టీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇళ్లు కట్టించేందుకు కృషిచేస్తా. పద్మ శ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో ఆరోహామీని కూడా ఇస్తున్నా డంపింగ్ యార్డ్ దానవాయిగూడెం నుంచి తరలింపు, పాలేరు చెరువు, బుద్ధ స్తూపం, తీర్థల క్షేత్రం పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా. మీ శీనన్న మాట ఇస్తున్నాడు... తప్పేది లేదంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు కోరారు.



# అడుగడుగునా నీరా"జనం"



- ప్రచారంలో ఎమ్మెల్యే కందాళ దూకుడు
- లోకల్ సెంటిమెంట్ తో ప్రచారం





పాలేరు నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారానికి సెంటిమెంట్ గా తొలి రోజు కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో ప్రచారాన్ని మొదలు పెట్టి అగ్రహారం, నెలపట్ల, గట్టు సింగారం గ్రామాల్లో రాత్రి వరకు కొనసాగింది. రెండవ రోజు నేలకొండపల్లి మండలంలో మొదట గువ్వలగూడెం, ఆచర్లగూడెం, ఆరేగూడెం, కోనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెం గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహిళలు కందాళకు మహిళలు కుంకుమ తిలకం దిద్ది, హారతి పట్టి, పుల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో ఎమ్మెల్యే కందాళ మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వారి నంబర్లు మి దగ్గర ఉన్నాయా..? ఏదైనా సమస్య చెప్పుకోవడానికి ఒక్కసారైన క్యాంప్ కార్యాలయంకి వెళ్ళారా..? నేను పాలేరు బిడ్డను, మీ వాడిని, మీకు కష్టం వచ్చిందని తెలిస్తే పరుగు పరుగున వచ్చి మీకు తోడుగా నిలబడిన అందుకే మీ బిడ్డగా మీ దగ్గరకు వస్తున్న ఆలోచించి ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ కార్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మాయ మాటలు చెప్పే వారిని నమ్మకండి, వారు ఓట్ల సమయంలో వచ్చి మాయ మాటలు చెప్పి గెలిచాక మీ కంటికి కూడా కనపడరు. అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న దళితులందరికీ దళిత బందును రెండు విడతల్లో అందరికీ ఇస్తానని వాగ్దానం చేశారు. నేను పార్టీలు చూడను, అన్ని వర్గాల ప్రజలను ప్రేమించా, నేను ఎలాగైతే మీ అందరికీ సేవా చేశానో మీరు కూడా ఓట్లు వేసి మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు.ఈ ప్రచారంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీ ఆర్ ఎస్ చేరారు. పలువురిని అయన పరామర్శించారు. ప్రచారంలో కూసుమంచి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వేముల వీరయ్య, నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, జడ్పిటిసి ఇంటూరి బేబీ, ఎంపీపీ వజ్య రమ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్
- వీడియో కాన్ఫరెన్స్ సమావేశం
- హాజరైన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు







భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. పూర్తి భద్రతతో ఈవీఎం యంత్రాలు తరలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని, సి– విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే. జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు, భువనగిరి ఆర్డీఓ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అమరేందర్, నోడల్ అధికారులు నారాయణరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో పలుకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

గరిడేపల్లి, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ గ్రామ పంచాయతీకి పలు గ్రామాలకు చెందిన చెందిన, బిఆర్ఎస్ నాయకులు కర్నే సైదిరెడ్డి మరియు కర్నే వీరారెడ్డి లను పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ ఉత్తంకుమార్ తర్వాత గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సామల వెంకట రెడ్డి మరియు ఉపాధ్యక్షుడు ఓరుగంటి ఛిరంజీవి ఆధ్వర్యంలో సైదిరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం యువతని పూర్తిగా మోసం చేసిందని గ్రామాలలో యువత కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ డెబ్బై సీట్లను పైబడి గెలుచుకుంటుందని ఎంపీ ఉత్తమ్ తెలిపినారు, గ్రామ కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, రైల్వే జోనల్ మెంబర్ ఎరగాని నాగన్న గౌడ్, పిసిసి సెక్రెటరీ ఈడుపుగంటి సుబ్బారావు, గ్రామ కార్యకర్తలు లింగయ్య, నాగిరెడ్డి, చామకూరి రజిత, కర్నె రాఘవరెడ్డి, లింగారెడ్డి, కర్నె రవీందర్ రెడ్డి, నరేంద్రరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాల్యాద్రి, సాధే వెంకన్న గాను బండ గ్రామం నుండి కాంగ్రెస్



పార్టీలోకి వెంకటేశ్వర్లు, మైసయ్య, మంగళపల్లి వెంకన్న, లచ్చయ్య, రెడ్డిపంగు యేసు దాసు, నరేష్, చింతకాయ ఏడుకొండలు, వీరస్వామి, ఎంపీటీసీ పాకాల పరమేష్, గ్రామ అధ్యక్షుడు మంగళపల్లి నాగేంద్రబాబు, సురేష్, అంజిరెడ్డి, సైదులు, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కారు జోరు జవహర్ నగర్ లో బిఆర్ఎస్ దే గెలుపు

## - మేయర్ కావ్య

మేడ్చల్, జవహర్ నగర్ అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ లోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి పేదల పక్షపాతి అని ఇప్పటికే రుజువు అయిందని, బీఆర్ఎస్ కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మేయర్ కావ్య చెప్పారు. సోమవారం కార్పొరేషన్ లోని 19, 21, 22, 24, 27, 28 డివిజన్లో ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ చామకూర శాలిని మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా గత కాంగ్రెస్ పాలకులు జవహర్ నగర్ ను పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేసి కార్పొరేషన్ రూపురేఖలు మార్చిన ఘనత మంత్రి మల్లారెడ్డి కే దక్కుతుందని, జీవో నెంబర్ 58 59 ద్వారా ఎంతోమందికి యాజమాన్య హక్కులను కల్పించారని ఆమె చెప్పారు. మళ్లీ ఒకసారి



మల్లారెడ్డిని గెలిపించాలని జవహర్ నగర్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బింగి లావణ్య సతీష్ గౌడ్, పార్టీ అధ్యక్షులు కొండల్, సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ పాషా, స్థానిక ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

## - కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య

ఆలేరు టౌన్, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీమ్ లతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని, ఆలేరును అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వర్ రాజ్, మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, దూసరి ఆంజనేయులు గౌడ్,




తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో పేదలకు న్యాయం

## - ఓటును అమ్ముకోవద్దు
## - మంత్రి మల్లారెడ్డి ఒక జోకర్
## - మంత్రి మల్లారెడ్డి చిత్తుగా ఓడిస్తా
## - మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వదిలేష్ యాదవ్

మేడ్చల్, జోహార్ నగర్ అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): టిఆర్ఎస్ పార్టీని నమ్మవద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రష్ యాదవ్ అన్నారు. మల్లారెడ్డి కి మతిభ్రమించిందని కేవలం డబ్బుతో గెలుస్తానని విర్రవీగుతున్నాడు, ఇకపై మేడ్చల్లో మంత్రి మల్లారెడ్డి ఆటలు సాగవని బిఆర్ఎస్ పార్టీ ని ప్రజలు నమ్మరని మల్లారెడ్డి ని ఓడించడానికి మేడ్చల్ ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. సోమవారం జవహర్ నగర్ లోని అరుంధతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రష్ యాదవ్ కొంతమంది బిజెపి మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు, ఈ సందర్భంగా వజ్రం చేదుగా మాట్లాడుతూ జవహర్ నగర్ లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి




ఇక్కడ చూసిన కనిపిస్తుందని, మాయల పకీరు మల్లారెడ్డి మాయ మాటలు చెప్పి ఇక్కడి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. మేడ్చల్ లో ప్రతి ఇంటికి కాంగ్రెస్ ఆరు క్యాలెండర్ స్కీం లను తీసుకెళ్తానని ప్రజలందరినీ చైతన్య పరుస్తానని, అత్యధిక మెజార్టీతో మేడ్చల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిహారిక గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, రాజు యాదవ్, సదానంద్, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికుడు నిరంజనుడు

## - వ్యవసాయనికి పెద్ద పీట వేసిన మంత్రి
## - మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

వనపర్తి టౌన్, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): జిల్లా అభివృద్ధి కోసం అనుక్షణం ఆలోచిస్తూ నిరంతరం కష్టపడే నిరంతర శ్రామికుడు నిరంజనుడు అని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. సోమవారం సాయంత్రం మోజర్ల, మదిగట్ల గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి ని ఆయా గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయనికి సాగునీరు లేక ఉన్న గ్రామాలను విడిచి పెట్టి పొట్ట కూటి కోసం మహనగరాలకు వలసలు వెళ్లిన పరిస్థితి ఆనాటిది ఉద్యమ సమయంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రతి గ్రామాలకు వెళ్లిన సందర్భంలో ఆ పరిస్థితులను చూసిన తెలంగాణ రాష్ట్రం వస్తేనే బతుకుల్లో మార్పు వస్తుందని కన్నీరు పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. స్వరాష్ట్రం ఏపార్టు అయిన తరువాత వనపర్తి నియోజకవర్గ పరిధిలో ప్రతి ఎకరాకు సాగునీరును అందించడంతో వలసలు తగ్గాయని, కుటుంబ సభ్యులతో కలిసి రైతులు వ్యవసాయం చేసుకుంటూ సంతోషంగా ఉన్నారని ఆమె వివరించారు. మీ నీళ్ల నిరంజన్ రెడ్డి నీ మరొకసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.





# చిందు కుల సంఘం నకిరేకల్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

## - ముఖ్య అతిథిలుగా చిందు కుల సంఘాల జిల్లా నాయకులు

నకిరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): నకిరేకల్ నియోజకవరర్గంలో చిందు కులస్తులు అక్కేనపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అవరనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నకిరేకల్ నియోజకవర్గ స్థాయి చిందు హక్కుల పోరాట సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీకి అధ్యక్షులు గా గడ్డం కాషయ్య, గౌరవ అధ్యక్షులుగా గడ్డం ఎల్లయ్య, ఉపాధ్యక్షులు గా గడ్డం శ్రీనివాస్, ప్రధాన గా జనంపెల్లి స్వామి, కోశాధికారి గా గడ్డం యాదగిరి, ప్రచార కార్యదర్శి గా గడ్డం సైదులు, కుల సంఘం చిట్టి ఏజెంట్ గా గడ్డం గొరయ్య, క్యాషియర్ గా గడ్డం నర్సింహా, కార్యవర్గ సభ్యులు గా గడ్డం బిక్షపతి, గడ్డం అనిల్ కుమార్, గడ్డం పరుశరాములు, గడ్డం స్వామి, గడ్డం యాదగిరి, గడ్డం ప్రసాద్, గడ్డం వెంకటయ్య, ముఖ్య అతిథిగా కుల పెద్ద మనుషులు గడ్డం శంకరయ్య ఎన్నికైనారు. ఈ కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు గడ్డం పశుపతి, ఎస్సి 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉ



మ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి ల అధ్వర్యంలో కమిటీ ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు గడ్డం కాశయ్య మాట్లాడుతూ మా ఎన్నిక కి సహకరించిన ముఖ్య అతిథులకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో చిందు కుల సంఘం బలోపేతం, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ, పరిష్కార దిశగా అడుగులు వేస్తూ, ఈ కమిటీ నుండి ఎవరికి ఎలాంటి అపద వచ్చిన వారికి అందుబాటులో ఉండి ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిందు కులస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారు

## - టిడిపి మండల అధ్యక్షుడు వింజమూరు వెంకటయ్య




నేరేడుచర్ల, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఏరోటి కాడి పాట ఆరోటికాడ పాడటం అనేది కానీ రెండు నాల్కల దోరణి అనేది తన హెూదాకు తగదనీ అందుకు నిన్న కోదాడ సభలో మాట్లాడిన ప్రసంగం ఉదాహరణ అని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంటు సీనియర్ నాయకులు నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య తీవ్రంగా విమర్శించారు. కోదాడ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ బిసి సామాజిక వర్గానికి చెందిన వారని ఆ నియోజకవర్గంలో ఎక్కువ శాతం బిసి లు ఉన్నందున మన అభ్యర్థిని గెలిపించాలని రెడ్డి కులాల వారిని ఓడించండని సభా వేధిక ద్వారా ప్రజలను కోరారనీ మరి రేపు 31వతేదీన జరుగబోయే హుజూర్ నగర్ సభలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి హుజూర్ నగర్ నియోజకవర్గ రెడ్డి సామాజిక వర్గ యేతర ఓట్లు ఎందుకు వేయాలి ఏవిధంగా వేయమంటారని ప్రశ్నించారు. కేసీఆర్ కి టిఆర్ఎస్ పార్టీకి కులాల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు పెట్టడం, రెచ్చగొట్టి లబ్ది పొందడం అలవాటు అయిందని గతంలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి దిగజారుడు రాజకీయం చేయలేదని ప్రజలు గమనించినారనీ మూడవసారి దగా పడేందుకు ప్రజలు అమాయకుల కారనీ ఇంజమూరి వెంకటయ్య కేసీఆర్ ద్వంద విధాన పట్ల ద్వజమెత్తారు.

# పని చేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు

## - వనపర్తి పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాను
## - దేశంలో వ్యవసాయిక జిల్లాగా వనపర్తిని అగ్రస్థానంలో ఉంచడమే లక్ష్యం
## - బీఆర్ఎస్ లోకి వలసల జోరు
## - 4వ వార్డు కు చెందిన బీజేపీ నాయకులు మహిళలు పార్టీలో చేరికలు
## - రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): ప్రజలకు ఏం కావాలో గ్రహించి అభివృద్ధి పనులు చేసుకుంటూ పని చేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, వనపర్తి పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టానని, దేశంలో వ్యవసాయిక జిల్లాగా వనపర్తిని అగ్రస్థానంలో ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. జిల్లా కేంద్రం 4వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మునికుమార్, బాలరాజు ఆధ్వర్యంలో సోమవారం మంత్రి నివాస గృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేస్తున్న అభివృద్ధి నిత్యం గమనిస్తున్నామని ఇంత అభివృద్ధి చేసే నాయకుడి వెంట మేమంతా నడవాలని ఉద్దేశ్యం తో పార్టీలో చేరడం జరిగిందని అభివృద్ధి లో భాగస్వాములం అవుతామని వారు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా, ఎంత వేగంగా పని చేస్తే అంత వేగంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎం కావాలి ఎం చేయాలో ముందు చూపుతో ప్రణాళికలను సిద్ధం చేసుకుని పనులు చేయడం వల్లనే అభివృద్ధి మీ ముందర కనిపిస్తుందని, మాటలు చెప్పడం రాదు పని చేయడం నా పని మంత్రి నిరంజన్ రెడ్డి వివరించారు. వనపర్తి ని విద్యాపర్తి గా





మార్చడంతో పాటు మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్, మత్స్య, వ్యవసాయ కళాశాలను తీసుకుని రావడం వల్ల ఉన్నత విద్య కోసం బయటి ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా కేంద్రంలోనే అభ్యసించవచ్చునని మంత్రి వివరించారు. చేయాలన్న సంకల్పం ఉంటే వనపర్తి అభివృద్ధి ఇంత వేగంగా అభివృద్ధి చేయవచ్చని చేసి చూపించానని మంత్రి గుర్తు చేశారు. పాత కొత్త నాయకులు అందరు కలిసి పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, కో అప్షన్ సభ్యులు ఇమ్రాన్, మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము, నాయకులు రామస్వామి, బొడ్డుపల్లి సతీష్ కుమార్, చేరిన వారిలో శివ కుమార్, వెంకటేష్, విజయ్, వెంకటేష్, యాదగిరి, శ్రీకాంత్, భీమ్ నాయక్, రమేష్, దశరతమ్మ, అంజలి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాల్ గ్రామ బూత్ స్థాయి సమావేశం

యాచారం, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లవెల్లి జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ యొక్క సమావేశం లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మాల్ గ్రామంలో భారీ మెజారిటీ తీసుకు రావాలని చర్చించారు. ఈ యొక్క కార్యక్రమంలో యాచారం మండల జెడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, ఎంపీటీసీ గులాం ఇష్రత్ సుబాని, ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పోలే మహేష్, యూత్ అధ్యక్షులు కల్లూరి గోపీ, ఉపాధ్యక్షులు తోకల అశోక్, సీనియర్ నాయకులు కల్లూరి శివ,పోలే జంగయ్య, వరికుప్పల వెంకటేష్, గుడు



గుంట్ల యాదయ్య,బాలకృష్ణ, నరేందర్‌రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.


# మర్రి నిరంజన్ రెడ్డి భవిష్యత్ కార్యాచరణ పై సమావేశం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మాజి ఎంపిపి, టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి తన భవిష్యత్ కార్యాచరణ పై మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు ఇబ్రహీంపట్నంలోని వికె కన్వెన్షన్ హాల్లో సమావేశం నిర్వహించనున్నారు. అనుచరులు, అభిమానులు, ఎంఎన్ఆర్ యువసేన టీం సభ్యులు ఎవరు కూడా అధైర్య పడవోద్దని మీ కోసం నేను ఉన్నా అంటూ ఇబ్రహీంపట్నంలోని జరిగే సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు రావాలని పిలుపునిచ్చారు. తనని అభిమానించి ఆరాధించిన ప్రతి గుండెకు ఇదేనా ఆహ్వానం అని,నా అభిమానులు ఎవరు కూడా పార్టీ టికెట్ రాలేదని అధైర్య పడకండని, నాకోసం వెన్నుదంటి నిలిచి నాకోసం పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. మీతో గడిచిన ప్రతి నిమిషం ప్రతి రోజు నాకోసం కష్టపడ్డ కార్యకర్తకు నా గుండెల్లో చోటు కల్పిస్తా అని అన్నారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ఏ నిర్ణయం తీసుకోమన్న ధానికి ముందుకు నడవడడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లోకి కొనసాగుతున్న వలసల జోరు

- బీఆర్ఎస్ పార్టీ, టిడిపి పార్టీల నుంచి సర్పంచులు మాజీ సర్పంచ్ లు,వార్డ్ మెంబర్లు
- చేరికలతో హస్తం పార్టీలో మరింత ఉత్సాహం
-పార్టీలో చేరిన వారందరికీ స్వయంగా కండువా కప్పి ఆహ్వానం
-ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజల చేతిలో బిఆర్ఎస్ పార్టీ పని ఖతం
- మల్ రెడ్డి రంగారెడ్డి







ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ గ్రామం నుండి బీఆర్ఎస్, బిజెపి, టిడిపిలకు చెందిన వార్డు సభ్యులు, మైనార్టీ నాయకులు జెఎన్ఎన్యుఆర్ఎం కాలనీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వందలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచాల మండలం లింగంపల్లి గ్రామ సర్పంచ్ పెరుకు మూర్తి వినోదాతో పాటు ఆంబోత్ తండా నుండి వందలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతం బాలరాజు యాదవ్, శశిధర్, హన్మండ్ల యాదగిరి, కమల్ నాథ్ రెడ్డితోపాటు 50 మంది కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, శేరిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరుకుడి భాస్కర్, రామలింగం తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. యాచారం మండలం, గునుగల్, మాల్, తక్కల్లపల్లి, కొత్తపల్లి గ్రామానికి చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాశం అశోక్ గౌడ్ తో పాటు 50 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు మల్ రెడ్డి రంగారెడ్డి నీ కలిసి వారి సంఘీభావాన్ని, పూర్తి మద్దతును ప్రకటించారు.

# ఫామ్ హౌస్ కి పరిమితమైన సీఎం కేసీఆర్

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య



ఆలేరు టౌన్, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ఆలేరులో జరిగిన సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అనడం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ తహసిల్దార్ పట్టుబడ్డాడు అన్నారు. ధరణిలో అవకతవకలు లేనట్లయితే ఇలాంటి తప్పులు ఎందుకు జరుగుతాయని ప్రశ్నించారు. ధరణిలో లోపాలు ఉండడం వల్లే రెవిన్యూ ఆఫీసులలో లంచాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలు అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అన్నారు. తెలంగాణలో కేసీఆర్ కు నూకలు చెల్లాయి అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని మాయ మాటలు చెప్పిన నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండరాజ్ వెంకటేశ్వర్ రాజ్, ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్, నాయకులు గాజుల దశరథ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా రాపోల్ నవీన్



నేరేడుచర్ల, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలానికి చెందిన ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల నాయకుడు రాపోల్ నవీన్ హుజూర్నగర్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించి నందుకు బీఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. బిఎస్పి మండల అధ్యక్షుడు తక్కెళ్ళపల్లి నాగార్జున, రామస్వామి లంజపల్లి బిక్షం వినోద్ పలువురు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పాలమూరు ప్రజా బేరి సభను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం అంజి



వనపర్తి టౌన్, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): ఈనెల 31 మంగళవారం కొల్లాపూర్ లో జరిగే పాలమూరు ప్రజాభేరి సభకు ముఖ్య అతిథిగా శ్రీమతి ప్రియాంక గాంధీ విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు జనాన్ని తరలించి, జన సమీకరణతో సభను విజయవంతం చేయగలరని కోరారు.

# ఎన్నికల అధికారులకి నేడే శిక్షణా కార్యక్రమం ప్రారంభం



- ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండి విధులకు హాజరు కావాలని పిలుపు
- జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): జిల్లాలో నేటి నుండి రెండు రోజుల పాటు ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె. జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేడు 31 వ తేదీన, నవంబర్ 1 వ తేదీన రెండు రోజుల పాటు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో ఉదయం 9-00 నుండి 1.30 వరకు, మధ్యాహ్నం 1-30 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి 1005 ప్రిసైడింగ్ అధికారులకు, 1005 అసిస్టెంట్ పిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో విధులు కేటాయించిన ప్రతి ఒక్కరూ అందుబాటులో వుండి ఎన్నికల విధులకు హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపు లేదని, ఎవరైనా విధులకు గైరు హాజరు అయితే రిప్రజేంటేటివ్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

# బీఆర్ఎస్ హవా పార్టీలోకి యువత భారీ చేరికలు

- అభివృద్ధి చేసే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తోనే మేము






ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాయకత్వం కావాలంటున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు అందుకే, పనిచేసే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తోనే మేము ఉంటామని ఇబ్రహీంపట్నం మండలంలోని పోల్కంపల్లి, చర్లపటేల్ గూడ గ్రామాల నుండి 100మందికి పై కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి పార్టీలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, కష్టపడి భారీ మెజారిటీ ఇస్తామని అన్నారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఇబ్రహీంపట్నం గడ్డపైన మళ్లీ గులాబీ జెండా ఎగరేసి మంత్రి పదవి గా చూడాలని కోరుతున్నామని అన్నారు.

# అత్యవసర విభాగాల ఉద్యోగులకి పోస్టల్ బ్యాలెట్ అవకాశం

- ఎన్నికల సంఘం నుండి ఆమోదం ఉన్న మీడియా ప్రతినిధులకి ఈ సారి అవకాశం
- పోలింగ్ రోజుకి మూడు రోజుల ముందే పోస్టల్ బ్యాలెట్ వినియోగం
- జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా ప్రకటన



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల వేళ అత్యవసర విభాగాలకు సంబంధించిన సిబ్బందికి ఎన్నికల కమీషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హమనుంతు కె.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ క్రింది విభాగాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వే, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియా, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్, కుటుంబ ఆరోగ్య శాఖ, స్టేట్ ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయ్, బిఎస్ఎన్ఎల్, పోలింగ్ రోజున ఎన్నికల కమీషన్ ఆమోదం పొందిన మీడియా సిబ్బందికి, ఫైర్ సర్వీస్ శాఖల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేయుటకు అర్హులని, వీరందరికీ ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినందున ఇట్టి శాఖలకు సంబంధించిన నోడల్ అధికారుల
నుండి '12 డి' ఫారమ్ పొంది దరఖాస్తు నింపి వారికి సంబంధించిన అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారికి అందచేసినట్లయితే వారికి పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలెట్ పంపబడుతుందని, పోస్టల్ బ్యాలెట్ ను పోలింగ్ రోజుకు 3 రోజుల ముందు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయములో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చునని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

# ఈ ఏడాది పత్తి రైతులకు నష్టాలే



ఆదిలాబాద్ :తెల్లబంగారానికి ప్రసిద్ధి చెందిన ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది పత్తి రైతులకు నష్టాలే మిగిలాయి. ఊహించని విధంగా ధర పడిపోవడం.. నెలల తరబడి నిల్వ ఉంచిన ధర పెరగక పోవడంతో నిరాశే మిగిలింది. పత్తి కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్నా.. వ్యాపారులు ధరలు పెంచకపోవడంతో తక్కువ ధరకే పత్తి అమ్ముకోవాల్సి వస్తుంది. వ్యాపారుల సిండికేట్ గా మారి ధరలు పెరగకుండా చేస్తున్నారని, దీంతో గతేడాదితో పోలిస్తే రైతులు కోట్ల రూపాయలు నష్టపోతున్నట్లు రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.జిల్లాలో ఆదిలాబాద్, జైనాథ్, బోథ్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ మార్కెట్లలో పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయి. జిల్లాలో ఈ ఏడాది 3 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. 20 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. కానీ పంట చేతికొచ్చిన సమయంలో వర్షాలు కురిసి చాలావరకు పంట నేలపాలై, దిగుబడి తగ్గింది. అక్టోబర్ లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం కాగా ఇప్పటి వరకు 9 లక్షల క్వింటాళ్లు మాత్రమే మార్కెట్ కు వచ్చింది. అటు జిల్లాలో వ్యాపారులు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో దాదాపు 2 లక్షల క్వింటాళ్ల పత్తి మహారాష్ట్రకు తరలిపోయినట్లు సమాచారం. అక్కడ క్వింటాల్ కు రూ. 9 వేల ధర పలకడంతో సరిహద్దు గ్రామాల్లన్నీ అక్కడి మార్కెట్లకే పంటను తరలించారు. ప్రస్తుతం కొనుగోళ్లు చివరి దశకు చేరాయి. మరో 50 వేల క్వింటాళ్ల వరకు మాత్రమే పత్తి మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గతేడాది పత్తి ధర క్వింటాల్ కు రూ.9 వేల నుంచి రూ.10 వేల వరకు పలికింది. దాదాపు 9 లక్షల క్వింటాళ్ల పంటను గతేడాది కొనుగోలు చేశారు. ఈ ఏడాది రైతులు రూ.7,500కు మించి ధర పలకలేదు. దీంతో ప్రతీ రైతు క్వింటాల్ కు రూ. 2 వేల వరకు నష్టపోయాడు. ఈ లెక్కన గతేడాదితో పోలిస్తే ఈ ఏడు రూ.180 కోట్ల నష్టం వచ్చింది. గతేడాది చివరలో దాదాపు రూ. 12 వేల ధర కూడా పలికింది. దీంతో ఈ ఏడాది కూడా అదే రీతిలో ధరలు వస్తాయని రైతులు ఆశించారు. మొదట్లో రూ. 9 వేలు పలికిన ధర కొన్ని రోజులు మాత్రమే నిలకడగా ఉంది. ఆ తర్వాత రోజురోజుకు పడిపోతూ వచ్చింది.
దాదాపు రెండు నెలలు రూ. 7 వేలు కూడా దాటని ధర వారం రోజుల నుంచి రూ. 7650 పలుకుతుంది. ఇప్పటికే 90 శాతం మంది రైతులు రూ.7వేల ధరకే పత్తిని అమ్ముకున్నారు. ఇటు వర్షాలు, చీడపీడల పురుగులతో దిగుబడి ఎకరానికి 5 క్వింటాళ్ల కూడా రాలేదు.ప్రతీ ఏడాది వ్యాపారులు పత్తి కొనుగోళ్లలో రైతులను మోసం చేస్తూనే ఉన్నారు. మార్కెట్ కు వచ్చిన పంటలో తేమ శాతం ఎక్కువగా ఉందని కోతలు విధిస్తూనే.. మరో వైపు గిట్టుబాటు ధర రాకుండా సిండికేట్ గా మారి రైతులకు నష్టం కలిగిస్తున్నారు. ఈ ఏడాది ధర పెంపు విషయంలో వ్యాపారులు అడుగు ముందుకేయడం లేదు. ఒకరోజు రూ.30 పెంచితే మరుసటి రోజురూ. 50 తగ్గిస్తూ వస్తున్నారు. దీంతో రైతులు వడ్డీలు కట్టలేక దళారులకు అమ్ముకొని అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది.

# రైతుల అంగీకారం లేకుండా భూ సేకరణ చేయొద్దు




యాచారం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీలకు, ప్రజావసరాలకు అసైన్డ్, పట్టా భూములను రైతుల అంగీకారం లేకుండా తీసుకోవద్దని, విధిలేని పరిస్థితుల్లో భూసేకరణ చేయాల్సి వస్తే సదరు కంపెనీల్లో వచ్చే లాభాలను రైతులకు నిర్ణీత దమాషాలో పంపిణీ చేయాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నిరూపరెడ్డి, కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి అన్నారు.యాచారంలో లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో 'తెలంగాణ భూమి-కారవాన్' అంశంపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. ఫార్మాసిటీకి అసైన్డ్/పట్టా భూములు తీసుకుంటున్న ప్రభుత్వం ఆ కంపెనీల్లో వచ్చే లాభాలను విధిగా రైతులకు కొంత వాటా ఇవ్వాలనే చట్టం ఉందన్నారు. ఏపీలో రాజధాని అమరావతి కోసం తీసుకున్న భూముల్లో రైతులకు ప్లాట్లు, ఫ్లాట్లలో అద్దె ఇచ్చేందుకు టీడీపీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. అయితే ప్రభుత్వ మార్పుతో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. అభివృద్ధి పేరుతో పేదల భూములను కంపెనీలకు కట్టబెట్టడం సరికాదన్నారు. ధరణి పాస్‌బుక్కులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాచారంలో మైనింగ్ జోన్, డంపింగ్ యార్డులకు అసైనీల భూములు తీసుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్ర క్షమించరానిదన్నారు. పేద రైతులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రిటైర్డ్ జడ్జిలు ముందుకు రావాలని జర్నలిస్ట్ పాశం యాదగిరి చెప్పారు.

# సబ్‌స్టేషన్ నిర్మాణంతో తీరిన కరెంట్ కష్టాలు



మాచారెడ్డి, : మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో కరెంట్ కష్టాలు తీరిపోయాయి. దీంతో వ్యాపారస్తులు, గృహ వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉమ్మడి మాచారెడ్డి జీపీకి అనుసంధానంగా ఉన్న గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామానికి నిత్యం విద్యుత్ సమస్యలు ఉండేవి. గజ్యానాయక్ తండా గ్రామం వ్యాపార, వాణిజ్య పరంగా దినదినాభివృద్ధి చెందుతున్నది. ఈ దశలో లో వోల్టేజీ సమస్య ఎక్కువైంది. మాచారెడ్డి, చుక్కాపూర్, కొత్తపల్లి, గజ్యానాయక్‌తండా నాలుగు గ్రామాలకు కలిపి ఒకే విద్యుత్ సబ్‌స్టేషన్ ఉండగా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎక్కడ ఎల్సీ తీసుకున్నా నాలుగు గ్రామాల్లో కరెంట్ కట్ అయ్యేది. చుక్కాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నిత్యం విద్యుత్ సమస్య ఉండేది. గతంలో లో-వోల్టేజీ సమస్య ద్వారా ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయేవి. ఇప్పుడు నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేయడంతో వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ హంజినాయక్, బీఆర్ఎస్ నాయకులు వరంగల్‌లోని ఎన్పీడీసీఎల్ ఆపరేషనల్ డైరెక్టర్ నర్సింగ్‌రావును పలుమార్లు కలిసి విద్యుత్ సమస్యపై విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో పలు మార్లు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం ప్రారంభానికి వచ్చిన సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే మంజూరు చేస్తూ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. వేగంగా పనులు పూర్తి చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేసుకోగా గత నెల 28న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అధికారులతో కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎన్నో ఏండ్ల నుంచి విద్యుత్ సమస్య ఉంది. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పరిష్కరించలేదు. ఎన్పీడీసీఎల్ ఆపరేషనల్ డైరెక్టర్ నర్సింగ్‌రావును కలవడం ద్వారా ఈ సమస్య సగం పరిష్కరమైంది. ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సబ్‌స్టేషన్ మంజూరు చేశారు.

# పంటలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న వ్యవసాయ శాఖ

కుమ్రం భీం ఆసిఫాబాద : వానకాలం పంటల సాగుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న అధికారులు పంటల సాగు, దిగుబడుల వివరాలతో పాటు రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో మొత్తం 4.60 లక్షల ఎకరాల్లో పంటలు సాగవనున్నట్లు అధికారులు అంచనాలు తయారు చేశారు. అత్యధికంగా 3,37,374 ఎకరాల్లో పత్తి, 58 వేల ఎకరాల్లో వరి సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇక కంది 44వేల ఎకరాలు, పెసర 2,948 ఎకరాలు, మినుములు 437 ఎకరాలు, సో యాబీన్ 1754 ఎకరాలు, ఇతర పంటలు 9009 ఎకరాల్లో సాగు చేయనున్నారు.
ఇవేగాకుండా చిరుధాన్యాలను సాగు చేసేందుకు కూడా అధికారులు ప్రణాళికలు రూపొందించా రు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు చిరుధాన్యాలను జిల్లాలోనే ఉత్పత్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నారు.
ఇందులో భా గంగా రాగి 400ఎకరాలు, కొర్రలు 2600ఎకరాలు, సజ్జలు 800 ఎకరాలు, సాములు 1800 ఎకరాలు, ఊదలు 1080 ఎకరాల్లో సాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వానకాలంలో విత్తనాల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# కలిసి మాత్రమే అడుగులు

హైదరాబాద్, : తెలంగాణ కాంగ్రెస్‌లో .. కోదండరాంపార్టీ తెలంగాణ జన సమితి విలీనం అవుతందని కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీనిపై కోదండరాం స్పందించారు. హైదరాబాద్‌లో జూపల్లి కృష్ణారావుతో సమావేశం అయ్యారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన .. కేసీఆర్ ను ఓడించడానికి కలిసి పని చేస్తాం కానీ.. విలీనం ప్రస్తావన అసలు లేదని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ఉన్న నిరంకుశ పాలనను అంతమొందించి ఒక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం అందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని.. అలాంటి ఐక్యతను సాధించే లక్ష్యంతో తప్పకుండా పనిచేస్తామని అన్నారు. అయితే విలీనం అనే ప్రసక్తే రాదన్నారు. టీజేఎస్‌ను విలీనం చేయాలన్న ప్రతిపాదనతో తనను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ కలిసారనే వార్తల్లో వాస్తవం లేదని.. అసలు చర్చలే జరగలేదని కోదండరామ్ స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు కలవాల్సిన అవసరం ఉందని, ఇక్కడ కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాదని, ఒక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడంలేదని, నిరంకుశత్వం కొనసాగుతోందని.. దాన్ని అంతమొందిచడానికి అన్ని పార్టీలు కలిసి రావాల్సిన అవసరం ఉందని, రాబోయే ఎన్నికలపై రాష్ట్ర కమిటీ మీటింగ్‌లో చర్చలు జరిపి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తెలంగాణలో ప్రజాస్వామిక పాలన రావాలని, దాని కోసం మహాకూటమిగా ఏర్పాడాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో జేఏసీ చైర్మన్ గా కీలక పాత్ర పోషించిన కోదండరాం.. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరలేదు. తెలంగాణ జన సమితి పేరుతో సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ పార్టీలతో కూడిన మహాకూటమిలో కలిసి పని చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలవద్దనే ఉద్దేశ్యంతో కూడా మహాకూటమిలో టీజేఎస్ చేరింది. అయితే అనుకూల ఫలితాలు రాలేదు. ఉద్యమ నేత రాజకీయ పార్టీ పెట్టినందున ప్రజల్లో అంచనాలు ఉన్నా? పార్టీ ఊహించిన స్థాయిలో బలోపేతం కాలేదు. ముదస్తు ఎన్నికల్లో సరైన ఫలితాలు రాకపోవడంతో కొంత మంది పార్టీని వీడి వెళ్లిపోయారు. ఆ తర్వాత పార్టీ నిర్మాణంపై దృష్టి సారించలేకపోయారు. ఆర్ఎస్ పాలనపై పూర్తి వ్యతిరేకంగా ఉన్న కోదండరాం ఎలాగైనా కేసీఆర్ గద్దె దిగాలని చూస్తున్నారు. కానీ, కోదండరాం ఒక్కరితో అది అయ్యే పనికాదు. ఒక ప్రొఫెసర్ గా? ఉద్యమ సారథిగా ఆయనకు తెలంగాణ పరిస్థితిపై పూర్తి అవగాహన ఉన్నందున కోదండరాంను కలుపుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. కారణం ఏదైనా కోదండరాం ఇటీవల అంత చురుగ్గా లేరు.కానీ ఆయనకు కొంత ఇమేజ్ ఉంది. ఉద్యమకారునిగా ఆయన ఇమేజ్ పార్టీకి పనికి వస్తుందన్న ఉద్దేశంతో.. కాంగ్రెస్ పార్టీ విలీనానికి ప్రతిపాదిస్తోంది. కానీ కలిసి పని చేయడానికి సిద్ధమే కానీ.. విలీనానికి అంగీకరించేది లేదని ప్రొఫెసర్ చెబుతున్నారు.

# లక్షలు వెచ్చిస్తున్నా ఉపయోగం లేదు



కరీంనగర్ : స్మార్ట్‌సిటీలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, ఫుట్‌పాత్‌లు, ఓపెన్ జిమ్స్, పార్కుల నిర్మాణం చేపడుతున్నారు. జనం తక్కువగా ఉండే ప్రాంతాలు, పాదచారులు నడువని ఎల్ఎండీ ఆనకట్ట సమీపంలోని బైపాస్ రోడ్డు వంటి ప్రాంతాల్లో కూడా ఫుట్‌పాత్‌లు, రెయిలింగ్ ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే ఇటీవల నగరంలో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ బస్‌బేలు, స్మార్ట్ బస్‌షెల్టర్లను చూసి ఎవరి కోసం వీటిని ఏర్పాటు చేస్తున్నారని జనం ప్రశిస్తున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రంగా ఉన్న కరీంనగర్ నలుదిశలా విస్తరించడమే కాకుండా నగరంలో రద్దీ అనూహ్యంగా పెరుగుతోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరపాలక సంస్థ సౌకర్యాలను కల్పించేందుకు కృషిచేస్తోంది. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని ప్రధాన రహదారుల్లో ఆకర్షణీయమైన బస్‌షెల్టర్లు, బస్‌బేలను ఏర్పాటు చేస్తున్నారు. వీటి వద్ద ఏర్పాటు చేసే అడ్వర్టయిజ్‌మెంట్ బోర్డుల ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అయితే లక్షలు ఖర్చుచేసి ఏర్పాటు చేస్తున్న బస్‌షెల్టర్లతో ఎంత మేరకు ప్రజలకు ఉపయోగం ఉంటుందని నగరపాలక సంస్థ అధికారులు ఆలోచించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రజల అవసరాలే ప్రధానంగా ఆలోచించి డీపీఆర్‌ను సిద్ధం చేసుకొని ఆ మేరకు ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం నగరంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్లు, బస్‌బేలు ఉపయోగపడటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండి బస్సుల కోసం, ప్రైవేటు వాహనాల కోసం, ఇతరత్రా అవసరాల కోసం వేచిచూసే ప్రయాణికులు, ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా బస్‌షెల్టర్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలాకాకుండా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు, ఆటోల కోసం వేచి చూసే ప్రాంతాల్లో కాకుండా జనం ఉండని ప్రాంతాల్లో బస్‌షెల్టర్లను, బస్‌బేలను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో ప్రజలకు ఎలా మేలు జరుగుతుందో అధికారులకే తెలియాలి. ప్రతి రోజు కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, దినసరి కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు బస్సుల్లో, ఆటోల్లో, ప్రైవేట్ వాహనాల్లో వెళ్లి వచ్చే వారి కోసం బస్‌షెల్టర్లు, బస్ బేలు ఉపయోగపడాలి. ప్రస్తుతం కొన్ని చోట్ల ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్లు అసాంఘిక చర్యలకు, రాత్రి వేళల్లో కుక్కలు, పందులు, పశువులు, మద్యం మత్తులో రోడ్డుపై నిద్రించే వారికి అడ్డాలుగా మారాయి. మరోవైపు బస్సులు, ఆటోలు, ప్రైవేట్ వాహనాల కోసం వేచి చూసే ప్రయాణికులు ఉండే ప్రాంతాల్లో బస్‌షెల్టర్ లేక పోవడంతో రోడ్డు పక్కన ఎండలో నిలుచొని ఇబ్బందులు పడుతున్నారు.

# జోరుగా గుట్కాదందా



సిద్దిపేట : సిద్దిపేట జిల్లాలో గుట్కాదందా జోరుగా కొనసాగుతున్నది. ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తూ కొందరు వ్యాపారులు రూ.కోట్లు సంపాదిస్తున్నారు. పక్కరాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుంచి దిగుమతి చేసుకుని కిరాణాషాపులకు, పాన్‌డబ్బాలకు రహస్యంగా పంపిణీ చేస్తున్నారు. అయినా కూడా సంబంధిత అధికారులు దాడులు చేయకుండా నిమ్మకుండి పోతున్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంతో పాటు గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల పట్టణాల్లో నిషేధిత గుట్కా ప్యాకెట్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కొంత మంది బడా వ్యాపారులు అర్ధరాత్రిళ్లు మహరాష్ట్ర, కర్ణాటక నుంచి గుట్కా ప్యాకెట్లను తీసుకొచ్చివారికి సంబంధించిన రహస్య గోదాముల్లో నిల్వ ఉంచుతున్నారు. అక్కడి నుంచి జహీరాబాద్, ఝరాసంగం, రాయికోడ్ బొడుమట్‌పల్లి, మెదక్, రామాయంపేట మీదుగా సిద్దిపేటకు తీసుకొస్తున్నారు. ఉదయంవేళ ద్విచక్ర వాహనాలపై కిరాణా షాపులకు, పాన్ డబ్బాలకు తరలిస్తున్నారు. సిద్దిపేట పట్టణంలో కిరాణాషాపులు, పాన్ డబ్బాలు అన్ని కలిపి సుమారు 2వేల వరకు ఉంటాయి. హుస్నాబాద్, గజ్వే ల్, దుబ్బాక పట్టణాల్లో సుమారుగా 3వేల వరకు షాపులు ఉన్నాయి. పక్క రాష్ట్రాల నుంచి దిగుమతి చేసిన గుట్కా, అంబర్ ప్యాకెట్లను ప్రతిదుకాణానికి రెండు రోజులకు ఒకసారి రూ.500 విలువ చేసే ప్యాకెట్లను అందజేస్తున్నారు. ఈ లెక్కన రెండురోజులకు ఒకసారి సుమారుగా రూ.25లక్షల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. ఇక జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, గల్లీల్లోని దుకాణాల్లో అమ్మకాలను చూస్తే నెలకు సుమారుగా రూ.5 కోట్ల వరకు గుట్కా వ్యాపారం సాగుతున్నది. సిద్దిపేట జిల్లా కేంద్రంగా గుట్కాదందా జోరుగా సాగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఎప్పుడైనా దొరికితే చిన్నచిన్న కిరాణాషాపుల వ్యాపారులపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. కానీ పక్కరాష్ట్రాల నుంచి దిగుమతి చేస్తూ గుట్కా దందాపై రూ.లక్షలు, కోట్లు సంపాదించే వారిపై పోలీసులు, అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలూ ఉన్నాయి. 2022లో జోరుగా గుట్కాదందా సాగినప్పటికీ పోలీసులు నమోదు చేసిన కేసులు ఐదులోపే ఉన్నాయి. పోలీసుల నిఘా లేకపోవడం వల్లనే విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. నిషేధిత గుట్కాకు అలవాటుపడిన యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ తరహా దందాపై పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకొని గుట్కా అమ్మకాలను నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు.

# నత్తనడకన మార్కెట్ నిర్మాణం



సంగారెడ్డి : సంగారెడ్డిలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయం పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొనుగోలుదారులు, వ్యాపారులకు ఇబ్బందులు తలెత్తకుండా.. ఒకేచోట అన్నిరకాల వెజ్, నాన్‌వెజ్, పూలు, పండ్లు తదితరాలు విక్రయించేలా జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.6.70 కోట్లు మంజూరు చేసింది. పట్టణంలోని బైపాస్ రోడ్డు మలుపు వద్ద పాత గృహనిర్మితి కేంద్రం ఆవరణలో రెండెకరాల స్థలాన్ని కేటాయించారు. మొత్తం 60 వెజ్, 26 నాన్‌వెజ్, పూలు 18, పండ్ల కోసం మొత్తం 104 దుకాణాలను నిర్మించాలని నిర్ణయించారు. నిర్మాణ పనులను 2021 డిసెంబరు 16న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మార్కెట్‌ను ఏడాదిలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అప్పట్లో మంత్రి కేటీఆర్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఏడాది గడిచినా పనులు కేవలం పునాదులు, ఫిల్లర్ల స్థాయిలనే ఉన్నాయి. నిర్మాణ సామగ్రి కూడా నాసిరకమైనది వాడుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి. నాణ్యత లేని స్టీల్, సిమెంట్, ఇసుకకు బదులు రాతిపొడి(డ్‌స్ట)ని వాడుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడుతున్నారు. సంగారెడ్డి పట్టణంలో సమీకృత మార్కెట్ సముదాయం పనులు పూర్తయితే అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. పట్టణంలో లక్షకు పైగా జనాభా ఉన్నారు. వీరితోపాటు చుట్టుపక్కల గ్రామాలైన అంగడిపేట, తాళ్లపల్లి, కులబ్‌గూర్, ఫసల్‌వాది, కంది, మల్కాపూర్, ఇరిగిపల్లి తదితర గ్రామాల ప్రజలు కూరగాయలు, పండ్లు, పూలను కొనడానికి సంగారెడ్డికే వస్తుంటారు. ఆది, సోమ, గురు, శుక్రవారాల్లో పట్టణంలో సంతలు జరుగుతాయి. ఈ సమయంలో పాత బస్టాండ్, కలెక్టరేట్, పోతిరెడ్డిపల్లి, బైపాసరోడ్డు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. సమీకృత మార్కెట్ సముదాయం నిర్మాణం పూర్తయితే మాంసం, కూరగాయలు, పూలు, పండ్ల విక్రయాలు ఒకేచోట జరగడంతో ఇబ్బందులు తీరుతాయి. అందుకే అధికారులు స్పందించి మార్కెట్ సముదాయ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

# రైతుల ఆనందం కోసమే సంబురాలు



రాజోలి, : రైతుల ఆనందం కోసమే రైతు సంబురాలు నిర్వహిస్తున్నట్లు అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహాం అన్నారు. మండలంలోని మాన్‌దొడ్డి గ్రామంలో లక్ష్మీ మాధవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఎద్దుల బలప్రదర్శన పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి ఉచిత కరెంట్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ ఆయకట్టుదారుల సంఘం మాజీ చైర్మన్ తనగల సీతారామిరెడ్డి, వడ్డేపల్లి జడ్పీటీసీ సభ్యుడు రాజు, సర్పంచు సవారి, ఎంపీటీసీ సభ్యుడు మన్సూర్, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దామని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం పిలుపునిచ్చారు. అయిజలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమిపూజ చేశారు. మునిసిపాలిటీ పరిధిలో నాయిబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాలు, రైతు సంఘం భవనం, ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాలు నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం పాతబస్టాండు నుంచి పోలీస్‌స్టేషన్ వరకు సాగిన సీసీ రోడ్డును పరిశీలించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ పార్టీ ముందుకు వెళ్తోందని, మరోమారు ప్రజలు తమను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోతుల జనార్దన్‌రెడ్డి, రాముడు, శ్రీదర్, నాగిరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ఆంజనేయులు, కాశపోగురాజు, మల్లికార్జున్, నరేంద్రవర్మ, కౌన్సిలర్‌లు సీఎం సురేష్, నర్సింహులు, సువర్ణ, రాణి పాల్గొన్నారు.

# ప్రయోగాలు చేసేదెలా?

## - రెండేళ్ళుగా నిధులు రాక ఇబ్బంది



అయిజ, : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వసతులు కరువయ్యాయి. అరకొర సదుపాయా లతో నెట్టుకురాలేక అధ్యాపకులు నానా తంటాలు పడాల్సి వస్తోంది. ప్రభుత్వ కళాశాలల్లోని ప్రయోగ శాలలు పనికిరాకుండా పోయాయి. పూర్తి స్థాయిలో పరికరాలు లేకపోవడం సమస్యగా మారింది. ఉన్నవి కూడా దుమ్ము పట్టి వృథాగా మారాయి. దీంతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రయోగాలు ఎలా చేయించాలో అర్థం కాక అధ్యాపకులు అవస్థలు పడుతున్నారు. రసాయనాలు అయిపోయాయి. ఇంటర్ బోర్డు నుంచి నిధులు వస్తే తప్ప నూతన పరికరాలు కొనే పరిస్థితి లేదు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఆరు కస్తూర్బాలు ఉన్నాయి. ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 13 ఉన్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో 3,444 మంది జనరల్, 694 మంది ఒకేషనల్ కోర్సు చదువుకుంటున్నారు. ద్వితీయ సంవత్సరంలో 3,233 మంది జనరల్, 589 మంది ఒకేషనల్ విద్యార్థులున్నారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాలు ప్రయోగ పరీక్షలు నిర్వహించలేదు. ఈ విద్యా సంవత్సరంలో పూర్థి స్థాయి సిలబస్‌తో ప్రాక్టికల్స్ నిర్వహించాలని ఇంటర్ బోర్డు ఆదేశించింది. దీంతో అధ్యాపకులు రెండేళ్లుగా మూలనపడ్డ ప్రయోగ వస్తువులు, పరికరాల దుమ్ము దులిపే పనిలో నిమగ్నమయ్యారు. భౌతిక శాస్త్ర ప్రయోగ పరికరాలు, రసాయన శాస్త్రం ప్రయోగాల్లో వాడే రసాయనాలు, జంతు, వృక్ష శాస్త్రాల ప్రయోగాల్లో వాడే వస్తు పరికరాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వీటిని కొనుగోలు చేయటానికి దాదాపు రూ.50.000 నుంచి రూ.80,000 వరకు ఖర్చయ్యే అవకాశం ఉందని అధ్యాపకులు తెలుపుతున్నారు. ఈ నిధులను ఇంటర్ బోర్డు కళాశాలలకు విడుదల చేసిన తర్వాతనే వాటిని కొనుగోలు చేసేందుకు అధ్యాపకులు చొరవ చూపుతున్నారు. ఇప్పటి వరకు బోర్డు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదనే అంటున్నారు. ఈ తతంగం అంతా పూర్తయ్యేందుకు దాదాపు 15 నుంచి 25 రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఫిబ్రవరి 15 నుంచి ప్రయోగ పరీక్షలు నిర్వహిం చేందుకు ఇంటర్ బోర్డు టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఆలోగా ప్రభుత్వం స్పందించి ప్రయోగ శాలలకు అవసరమైన నిధులు విడుదల చేయాలని అధ్యాపకులు, విద్యార్థులు కోరుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయోగ పరీక్షల నిర్వహణ కష్టసాధ్యం. ఇప్పటి వరకు నిధులు రాలేదు. మారిన సిలబస్‌కు అనుగుణంగా ప్రయోగాలు చేయించాల్సి ఉంటుంది. రసాయనాలు అయిపోయాయి. వస్తువులు, పరికరాలు పగిలిపోయాయి. మరి కొన్ని పనికి రాకుండా ఉన్నాయి. ప్రయోగాలకు సంబంధించిన పరికరాల కొనుగోలుకు వెంటనే నిధులు విడుదల చేయాలి.

# పారిశుధ్య కార్మికుల నియామకాల్లో ఇష్టారాజ్యం!



భువనగిరి : మెరుగైన పారిశుధ్య సేవలు అందించే పేరిట భువనగిరి మునిసిపాలిటీలో అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల నియామకాలు వివాదాస్పదం అవుతున్నాయి. పెరిగిన పట్టణ విస్తీర్ణం, జనాభాకు అనుగుణంగాపారిశుధ్య కార్మికుల నియామకాలకు సీడీఎంఏ ఇచ్చిన అనుమతి మేరకు చేపట్టిన నియామకాలు అందరినీ ఆశ్చర్య పరుస్తున్నాయి. 28మంది కార్మికుల నియామకాలకు 189 మంది దరఖాస్తులు చేసుకోగా ఎంపికైన 28మంది కార్మికులు సంక్రాంతి రోజున విధుల్లో చేరారు. అయితే ఆ 28 మందిలో 111మంది విలీన గ్రామమైన రాయగిరికి చెందినవారే కావడం గమనార్హం. పైగా వారిలో ఆరుగురు వైస్ చైర్మెన సమీప బంధువులని ప్రచారమవుతోంది. నియామకాలన్నీ నల్లగొండకు చెందిన ఓ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జరగడం, ఈ కార్మికులు నిర్వహించే పారిశుధ్య పనులను రెండు శాతం సర్వీస్ ట్యాక్సీతో ఆ ఏజెన్సీకి అప్పగించడం మరింత ఆశ్చర్యపరుస్తోంది. నియామకాలపై దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని పలువురు దరఖాస్తుదారులు మంగళవారం మునిసిపల్ కార్యాలయం ఎదుట దర్నా చేశారు. 28 మంది పారిశుధ్య కార్మికుల నియామకాల ప్రక్రియ నోటిఫికేషన జారీ అయినప్పటి నుంచే వివాదాస్పదమైంది. తొలుతగా మునిసిపల్ అధికారులే దరఖాస్తుల స్వీకరణ చేపట్టడంతో కొద్ది మంది కౌన్సిలర్లు ఆశావాహుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీంతో ఆ బాధ్యతను జిల్లా ఉపాధి కల్పనాధికారికి అప్పగించారు. ఈ మేరకు 189 మంది ఆశావహులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే నియామకాల ప్రక్రియను మునిసిపాలిటీనే చేపడుతుందని పేర్కొన్న అధికారులు నియామకాల డాక్యుమెంటేషన సాకు చూపుతూ నిబంధనలను పేర్కొంటూ ఉద్దేశపూర్వకంగా నల్లగొండలోని ఏజెన్సీకి నియామకాలను, రెండు శాతం సర్వీస్ చార్జీతో ఆ 28 మంది కార్మికుల పారిశుధ్య పనుల ఏజెన్సీకి కూడా అప్పగించారు. దీంతో నియామకాల ప్రక్రియ అంతా పాలకపక్షానికి అనుకూలంగానే జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నోటిఫికేషన నిబంధనల మేరకు 28 పోస్టులకు గాను వివిధ ప్రాంతాలకు చెందిన 189 మంది దరఖాస్తు చేసుకోగా మునిసిపల్ ముఖ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒకే ప్రాంతానికి చెందిన 11 మంది సమీప బంధువులతో పాటు టీఆర్ఎస్ కౌన్సిలర్లు సిఫార్సు చేసినట్టు ప్రచారమవుతున్న మరో 10 మందికే ఉద్యోగాలు రావడంతో నియామకాల ప్రక్రియ అంతా ఏకపక్షంగా జరిగిందని ప్రచార మవుతోంది. ఔట్ సోర్సింగ్ పారిశుధ్యకార్మికుల విధులు, వేతనాల చెల్లింపును మెప్మా పర్యవేక్షించాల్సి ఉండగా అందుకు భిన్నంగా ఓ ప్రైవేటు ఏజెన్సీకి కట్టబెట్టడంపె పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వీసులో మరణించిన 13 మంది ఎనఎంఆర్ పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు, నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని మొదటి నుంచి విపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను అధికారులు బేఖాతర్ చేయడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా సాగిన 28 మంది ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల నియామకాలను రద్దు చేయాలి. ఎనఎంఆర్ కార్మికులుగా దశాబ్దాల పాటు సేవలందిస్తూ సర్వీసులోనే మృతిచెందిన 13 మంది కార్మికుల కుటుంబాలకు అవకాశాలు ఇవ్వాలని కోరినప్పటికి అధికారులు స్పందించలేదు. నియామకాలను, పనులను ప్రైవేట్ ఎజెన్సీకి అప్పగించడం నిబందనలకు విరుద్ధం. విలీన గ్రామమైన రాయిగిరికే చైర్మన, వైస్ చైర్మన పదవులు దక్కడంతో అధిక నిధులు కేటాయించుకుంటున్నారు.

# భారత్‌తో మూడు యుద్ధాల తర్వాత బుద్ధొచ్చింది : పాక్



ఇస్లామాబాద్ : భారత దేశంతో మూడు యుద్ధాలు చేసిన తర్వాత తమకు బుద్ధి వచ్చిందని పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ చెప్పారు. కశ్మీరు వంటి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుని, ఇరు దేశాలు శాంతియుతంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దుబాయ్‌లోని ఓ అరబిక్ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంట ర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి షరీఫ్ ఇచ్చిన సందేశంలో, కశ్మీరులో జరుగుతున్నదానిని ఆపాలన్నారు. కశ్మీరులో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందన్నారు. పొరుగు దేశంతో శాంతిని కోరుకుంటు న్నామన్నారు. ‘‘మనకు ఇంజినీర్లు, డాక్టర్లు, నిపుణులైన కార్మికులు ఉన్నారు. ఇరు దేశాలు అభివృద్ధి చెందేవిధంగా ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు, సౌభాగ్యం కోసం ఈ ఆస్తులను ఉపయోగించుకోవాల నుకుంటున్నాం. శాంతియుతంగా జీవిస్తూ, అభివృద్ధి సాధించాలా? లేదంటే పరస్పరం కాట్లాడుకుంటూ వనరులను, సమయాన్ని వృథా చేసుకోవడమా? అనేది మనమే తేల్చుకోవాలి’’ అని చెప్పారు. భారత దేశంతో మూడు యుద్ధాలు చేశామని, వాటి వల్ల ప్రజలకు మరింత దుఃఖం, పేదరికం, నిరుద్యోగం వచ్చాయని అన్నారు. తాము గుణపాఠం నేర్చుకున్నామని, అయితే వాస్తవ సమస్యలను మనం పరిష్కరించుకోగలిగితే,శాంతియుతంగా జీవించాలని కోరుకుంటున్నామన్నారు. బాంబులు,ఆయుధాల కోసం వనరులను వృథా చేయాలని తాము కోరుకోవడం లేదన్నారు. ఇరు దేశాలు అణ్వాయుధ సామర్థ్యం కలవేనని, యుద్ధం జరిగితే, ఏం జరిగిందో చెప్పడానికి ఎవరు మిగులుతారని ప్రశ్నించారు. ‘‘భారత దేశ నాయకత్వానికి, ప్రధాన మంత్రి మోదీకి నా సందేశంఏమిటంటే, మనం ఓ చోట కూర్చుందాం. కశ్మీరు వంటి సలసల కాగుతున్న అంశాల పరిష్కారానికి నిజాయితీగా, శ్రద్ధగా చర్చించుకుందాం. శాంతియుతంగా జీవిస్తూ, అభివృద్ధి సాధించ దమా? లేదంటే ఒకరితో మరొకరం పోట్లాడుకుంటూ వనరులను, సమయాన్ని వృథా చేసుకోవడమా? అనేది మనమే తేల్చుకోవాలి’’ అని షరీఫ్ అన్నారు.

# రైసు మిల్లుల్లో ధాన్యం నిల్వలకు చోటు కరువు



కామారెడ్డి, : జిల్లాలోని రైసు మిల్లుల్లో గత యాసంగి, వానాకాలం సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. సీఎంఆర్ ధాన్యం, రైసుమిల్లుల్లో, గోదాంలలో ఎక్కడికక్కడే నిల్వలు అలాగే ఉండిపోయాయి. రాష్ట్ర గిడ్డంగులు, ఎఫ్‌సీఐ గోదాంలు ఖాళీ కాకపోవడంతో మిల్లుల్లో కస్టం మిల్లింగ్ ధాన్యం సంచులు నిల్వలు అలాగే ఉండిపోవడంతో ఈ యాసంగి సీజన్ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు మిల్లుల్లో చోటు లేకుండా పోతోంది. ఈ సీజన్‌లో కొనుగోలు చేసే ధాన్యాన్ని ఎక్కడ దింపుకోవాలంటూ మి ల్లర్లు సైతం తర్జనభర్జన పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎఫ్‌సీఐ నుంచి సకాలంలో వ్యాగన్లు రాక మిల్లుల్లో, గోదాంలో గత సీజన్‌లకు సంబంధించి ధాన్యం అలాగే ఉండడంతో అధికారులు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రారంభమయ్యాయి. కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యాన్ని తరలించే అవకాశం ఉంది. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 200లకు పైగా రైసుమిల్లులు ఉన్నాయి. ఇందులో 135 రా రైసుమిల్లులు ఉండగా 35పైగా బాయిల్డ్ రైసుమిల్లులు ఉన్నాయి. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యాన్ని బాయిల్డ్ రైసుమిల్లులకు కేటాయిస్తోంది. ఈ మిల్లుల్లో ఇప్పటికే గత వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించి ధాన్యం నిల్వలు అలాగే ఉండిపోయాయి. మరోవైపు గోదాంలు కూడా ఖాళీగా లేవు. జిల్లాలో రెండు చోట్ల మాత్రమే ఎఫ్‌సీఐ గోదాంలు ఉన్నాయి. ఈ గోదాంల్లో సైతం సీఎంఆర్ నిల్వలు పేరుకుపోయాయి. ఎఫ్‌సీఐ నుంచి సకాలంలో వ్యాగన్లు రాకపోవడంతో ఈ గోదాంలలో నిల్వలు ఖాళీ కావడం లేదని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో గత యాసంగి, వానాకాలం సీజన్‌లకు సంబంధించింది కూడా ధాన్యం మిల్లుల్లోనే ఉండిపోయింది. 2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి 2,76,677 మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసి మిల్లులకు కేటాయించారు. ఈ ధాన్యాన్ని మిల్లర్లు మర ఆడించి సీఎంఆర్ కింద తిరిగి ప్రభుత్వానికి 1.88 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తిరిగి అప్పగించాల్సి ఉంది. ఇందులో ఇప్పటి వరకు 1.33 వేలు మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైసును ప్రభుత్వానికి అప్పగించారు. మరో 55వేల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైసు మిల్లుల వద్దే ఉంది. గత వానాకాలం సీజన్‌లోనూ 4.90లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి మిల్లర్లకు అప్పగించారు. ఈ సీజన్‌కు సంబంధించి ఒక టన్ను కూడా సీఎంఆర్‌ను ఇప్పటికీ తిరిగి అప్పగించలేదు. జిల్లాలో ఎఫ్‌సీఐ గోదాంతో పాటు సాధారణ గోదాంలు సుమారు 35కు పైగానే ఉన్నాయి. ఈ గోదాంలో ఎఫ్‌సీఐ సంస్థయే అధిక కెపాసిటీ గల ధాన్యం నిల్వలే ఉంటాయి. జిల్లాలోని కామారెడ్డి శివారులోని గత కలెక్టరేట్ సమీపంలో 15వేల మెట్రిక్ టన్నుల, నర్సన్నపల్లి వద్ద 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఎఫ్‌సీఐ గోదాంలు మాత్రమే ఉన్నాయి. వీటితో పాటు బాన్సువాడలో ఎఫ్‌సీఐ గోదాంలు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే ?సీఎంఆర్ బియ్యం నిల్వలతో నిండిపోయాయి. ఇక మిగతా గోదాంలు ఎరువుల నిల్వలతో నిండిపోయాయి. కామారెడ్డిలోని 4 ఎఫ్‌సీఐ గోదాంలు గత కొన్నిరోజుల నుంచి ఖాళీగా లేవు. ఈ గోదాంలోని సీఎంఆర్‌ను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు కొన్ని రోజులుగా వ్యాగన్లు రాక అలాగే ఉండిపోతున్నాయి. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై అధికార యంత్రాంగం సిద్ధం అవుతోంది. ఈ సీజన్‌లో 6 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన కొనుగోలు కేంద్రాలకు 5.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు తరలించే అవకాశం ఉంది. కానీ ఇటీవల వరి పంటకు వచ్చిన తెగుళ్లతో దిగుబడులు తగ్గుతాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన 4.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చే అవకాశం ఉందని కొనుగోలు కేంద్రాలకు 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అదికారులు భావిస్తున్నారు. కొనుగోళ్లకై జిల్లా వ్యాప్తంగా 350 కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే 27 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అయితే కేంద్రాల నుంచి ?ధాన్యాన్ని రైసుమిల్లులకు తరలించడంపై అధికారులు మిల్లర్లు తర్జన భర్జన పడుతున్నారు. మిల్లుల్లో ధాన్యాన్ని దింపుకునేందుకు చోటు లేకపోవడం, గోదాంలు ఖాళీ లేకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎక్కడ దాచేదనే దానిపై సందిగ్ధత నెలకొంటుంది.

# కొండగట్టుకు కాళేశ్వరం జలాలు



మల్యాల : సీఎం కేసీఆర్ అన్నట్లుగానే కొండగట్టు ఆంజనే యస్వామి దేవస్థానానికి కాళేశ్వరం జలాలు చేరుకోనున్నాయి. ఇందుకు గాను ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి కాగ పైపులైన్ మార్గంలో చదును పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జడ్పీటీసీ కొండపల్కుల రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఫిబ్రవరి 15న కొండగట్టుకు సీఎం వచ్చిన సందర్భంలో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కొండ పైన సమృద్ధిగా నీటి వనరులు అందుబాటులో ఉంచడానికి సమీప వరదకాలువ నుంచి సంతోళ్ల లొద్ది ద్వారా నీటిని తీసుకురావాలని ఆ దేశించారు. దీంతో ఇరిగేషన్ అధికారులు పలు మార్లు పర్యటించి ప్రతిపాద నలను ప్రభుత్వానికి నివేదించారు. రూ.13.50 కోట్లు మంజూరు చేయడంతో ఇటీవటే టెండర్లు పూర్తయ్యాయి. వరదకాలువ 81 కి.మీ వద్ద నుంచి సంతో ళ్లలొద్ది వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించనున్నారు. వరదకాలువ వద్ద పంపుహౌస్ నిర్మించి అక్కడ ఏర్పాటు చేసే రెండు పంపు మోటార్ల ద్వారా నీటిని సంతోళ్లలొద్ది వరకు పంపి అక్కడి నుంచి కొండపైకి కాళేశ్వరం జలాలు వెళ్లనున్నాయి. పనులను ఆరు నెలల్లో ముగించాలని ప్రభుత్వం కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు అధికా రులు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలకు భారీగా తరలనున్న ధాన్యం

వికారాబాద్, : ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా కొన్ని రోజులుగా కార్యాచరణతో పనిచేస్తున్నారు. వరి విస్తీర్ణం ఆధారంగా జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు, ఇతర సదుపాయాల కల్పనకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో యాసంగిలో 90,522.05ఎకరాల్లో వరి సాగుచేశారు. దీన్ని బట్టి 2,04,000 టన్నుల ధాన్యం దిగుబడొచ్చే ఆస్కారముండగా, గ్రేడ్ రకాల ధాన్యం 11,878 మెట్రిక్ టన్నులొస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. మొత్తం దిగుబడిలో స్థానిక అవసరాలకు 38,760టన్నులు, విత్తనం కోసం 2125టన్నులు వినియోగించొచ్చని అనుకుంటున్నారు. ఇవన్నీ పోను కొనుగోలు కేంద్రాలకు 1,65,240టన్నుల ధాన్యం రావొచ్చని అంచనా వేస్తున్నారు. అందుకు జిల్లాలో 123 కొనుగోలు కేంద్రాలేర్పాటుకు నిర్ణయించారు. వాటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 24, ప్యాక్స్ 58, డీసీఎంఎస్ 33, ఏఎంసీలు 5, ఎఫ్‌ఏసీఎస్ ఆధ్వర్యంలో 3 కేంద్రాల చొప్పున ఏర్పాటుకు ప్రతిపాదించారు. జిల్లాలోని 18 మండలాల్లో వరి సాగు చేశారు. అత్యధికంగా బొంరాసపేట మండలంలో 14,777.13 ఎకరాల్లో, అత్యల్పంగా మర్పల్లి మండలంలో 0.25 ఎకరాల్లో సాగు చేశారు. మండలాల వారీగా చూసుకుంటే దోమ మండలంలో 12,935.13 ఎకరాల్లో, దౌల్తాబాద్ 11,159.34, యాలాల్ 10,949.21, కొడంగల్ 7,458.18, కులకచర్ల 7,357.35, పరిగి 5,501, ధారూరు 4,650.09, తాండూరు 4,518.05, చౌడాపూర్ 3,735.38, పెద్దేముల్ 3,567.13, బషీరాబాద్ 3,446.14, మోమిన్‌పేట్ 212.32, వికారాబాద్ 124.28, పూడూరు 47.2, నవాబ్‌పేట 44.29, కోట్‌పల్లి మండలంలో 33.2 ఎకరాల చొప్పున వరి సాగు చేశారు. ఏప్రిల్ నెల చివరి వారం వరకల్లా 15వేల టన్నుల ధాన్యం మార్కెట్‌కొచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మేలో 1.1లక్షల టన్నులు, జూన్‌లో 40,240 టన్నుల చొప్పున కొనుగోలు కేంద్రాలకు రావొచ్చని భావిస్తున్నారు. ఏప్రిల్ మూడో వారం చివరి కల్లా వరి కోతలు జోరందుకోనున్నాయి. ఈ లోగా కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. జిల్లాలో 123 కొనుగోలు కేంద్రాలేర్పాటు చేయాలని, మొత్తం 41.31లక్షల గన్నీ బ్యాగులు అవసరమవుతాయని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రేషన్ డీలర్ల వద్ద, ఇంతకు ముందు ఉపయోగించినవి 19,52,200, కొత్త బస్తాలు 19,07,500 చొప్పున అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. ఇంకా 3,23,240 బ్యాగులు అవసరమని అంచనా వేశారు. 3వేల టార్పాలిన్ షీట్లు అవసరం ఉండగా 2,400 ఉన్నాయని, 600 షీట్లు తెప్పించేందుకు చర్యలు చేపట్టారు. ధాన్యాన్ని శుభ్రం చేసేందుకు 123 ప్యాడీ క్లీనర్లు అవసరం అని ప్రతిపాదించారు. ధాన్యంలో తేమ శాతం పరిశీలనకు 246 మీటర్లు అవసరం కాగా.. 275 ఉన్నాయి. 264ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు సిద్ధంగా ఉంచారు. సేకరించిన ధాన్యం నిల్వలకు తాండూరు, పరిగి, కొడంగల్‌ల్లోని వ్యవసాయ మార్కెట్ కమిటీల గోదాములను సిద్ధం చేశారు.ఒక్కో గోదాములో 2,500 టన్నుల వంతున మూడు గోదాముల్లో 7,500 టన్నుల ధాన్యం నిల్వకు అవకాశం ఉంది. అదనంగా వచ్చే ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేయాలనే విషయమై ఉన్నతాధికారుతో చర్చిస్తున్నారు. జిల్లాలో గతంలో ధాన్యం సేకరణ ప్రారంభమైనా గన్నీ బస్తాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గన్నీ బ్యాగులు లేక కొనుగోళ్లు నిలిచిపోయిన సందర్భాలు సైతం ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించక నిల్వలు పేరుకుపోయి కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులతో రైతులు ఇబ్బందులుపడ్డారు. ఆన్‌లైన్‌లో సాగు విస్తీర్ణం నమోదుకాక కూడా ఇక్కట్లు పడ్డారు. ధాన్యం తెచ్చిన తర్వాత వర్షాలు కురుస్తుండడంతో వడ్లు తడిసి నష్టపోయారు. వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు



అవసరమైన టార్పాలిన్లు లేక ఇబ్బంది పడ్డారు. గతంలో ఎదురైన ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటేనే అవాంతరాలు లేకుండా కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది.

# విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర కీలకం



వికారాబాద్ : విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర కీలకమని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పాపిరెడ్డి అన్నారు. వికారాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లోట్రస్మా రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగయ్య ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, కోశాధికారిగాప్రకాశ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చిన్న చిన్న ప్రైవేటు పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. నాణ్యమైన విద్య అందినప్పుడు విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి చూపుతారన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌ఎన్ రెడ్డి, రాంచందర్, కేఎస్ రెడ్డి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# దివ్యాంగులపై దాడులు అమానుషం




సిరిసిల్ల: దివ్యాంగులపై దాడులు అమానుషమని, దాడులు ఆందోళనకు గురి చేస్తున్నాయని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంగళారపు రాజేందర్ అన్నారు. సిరిసిల్ల పట్టణం శ్రీభగవాన్ సత్యసాయి సేవా మందిరం ఆవరణలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేందర్, జిల్లా నాయకుడు మామిడాల నరేష్ మాట్లాడారు. రాష్ట్రంలో అక్కడక్కడ దివ్యాంగులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దివ్యాగులపై దాడులు చేసిన వారిపై ఫిర్యాదు చేసినా రాష్ట్రంలో అక్కడక్కడ కేసులు నమోదు కావడం లేదని, నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. దివ్యాంగులపై రాష్ట్రంలో ఎక్కడ దాడులు జరిగినా పాలకులు, అధికారులు వెంటనే స్పందించాలని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్


తాండూరు, : తాండూరు నియోజకవర్గంలో కాగ్నా, కాక్రవేణి నదుల్లో ఇసుక తవ్వకాలు చేపడుతూ అక్రమార్కులు దోచుకుంటున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. గతంలో ఇసుక అమ్మకాల ఇసుక అక్రమ రవాణాకు చెక్‌పెట్టేందుకు ప్రభుత్వ నిర్ణయించింది. ప్రభుత్వమే ఇసుక అమ్మి ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు నిర్ణయించింది. వాల్టా చట్టానికి అనుగుణంగా కలెక్టర్ ఆధ్వర్యంలో తహసీల్దార్లకు బాధ్యతలు కట్టబెట్టి ఇసుకను తవ్వుకునే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీనిపై ఇటీవల కలెక్టర్, మైనింగ్, భూగర్భ జలశాఖ అధికారులతో సమీక్షించారు. ఒక్కో ట్రిప్పు ఇసుక ట్రాక్టర్ తరలింపునకు రూ.600 చొప్పున ఫీజు విధించారు. జిల్లాలో అత్యధికంగా ఇసుక తాండూరు డివిజన్ పరిధి తాండూరు, బొంరాసపేట్, యాలాల, కొడంగల్, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల్లో లభ్యమవుతుంది. ఈ ప్రాంతాల్లోనే పెద్దఎత్తున అక్రమ రవాణా సైతం జరుగుతోంది. కాగ్నా, కాక్రవేణి, మూసి నదుల్లో ఇసుక తవ్వుతూ రాత్రీ పగలు తేడా లేకుండా రవాణా చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.4వేల నుంచిరూ.6వేల వరకు అమ్ముతున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం



అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. గతంలో ఇసుక అమ్మకాలగతంలో ఇసుక అమ్మకాల కోసం ప్రభుత్వం రూ.1800 నిర్ణయించగా,ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ధరను రూ.600కు తగ్గించారు. కొత్త విధానంలో అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోనున్నారు. ఇసుక రవాణా ట్రాక్టర్లను జీపీఎసతో అనుసంధానం చేసి అమ్మకాలు జరపాలని నిర్ణయించారు. కాగా ఇందుకు సంబంధించి వారం రోజుల్లో పూర్తిస్థాయి విధి విధానాలను ప్రభుత్వం వెల్లడించనుంది.

# సత్ఫలితాలు ఇస్తున్న నీటికుంటలు

జన్నారం : కవ్వాల్ అభయారణ్యంలో వన్య ప్రాణుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ అధికా రులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వన్య ప్రాణులకు అవసరమైన ఆహారం, నీటిని ఏర్పాటు చేయ డంతో పాటు వాటిని సంరక్షించేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇక్కడ వన్య ప్రాణులు, పక్షి జాతుల సంఖ్య పెరిగింది. వేసవిలో అట వీప్రాంతంలో నీటి కుంటలు ఏర్పాటు చేసి నీరు నింప డం తో వన్యప్రాణులు, పక్షులు దాహార్తి తీర్చుకుంటున్నాయి. గతంలో లేని విధంగా ఈ సంవత్సరం వేసవిలో ఉష్ణోగ్ర తలు అధికమయ్యాయి. గత మార్చి, ఏప్రిల్‌తో పోలిస్తే ఈ యేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఉష్ణోగ్రత్తలు అత్యధి కమయ్యాయి. గత నెల నుంచి పోల్చిన క్రమంలో ఉష్ణోగ్ర తలు 43 డిగ్రీల ఉష్ణోగత్రలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తీవ్రతమయ్యే అకాశాలు లేకపోలేదు. ఎంతటి జలసిరులు ఉన్నా ఉష్ణోగ్రతలు పెరుగు తుండడంతో నీటి నిల్వపై అటవీ అధికారులు దృష్టి సారిస్తున్నారు. అటవీ అధికారులు వన్య ప్రాణులకు నీటి లభ్యతతో పాటు గడ్డి క్షేత్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈయేడు కవ్వాల టైగర్ జోన్‌లో ఉష్ణోగ్రతలు అధికం కావడంతో వన్య ప్రాణు లకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. కవ్వాల టైగర్ జోన్‌లో అటవీ శాఖ అధికారులు పక డ్బందీగా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యంగా పల్లపు ప్రాం తాలతో పాటు లోతట్టు ప్రాంతాలను గుర్తించడమే కాకుం డా వన్య ప్రాణులు సంచరించే ప్రాంతాలను ఎన్నుకుని వాటి ప్రాంతాల్లో నీటికుంటలు, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయడంతో సాసర్‌వేల్స్ ఏర్పాటు చేయడం చేపట్టారు. దీంతో అటవీ ప్రాంతంలో నీటి నిల్వలు పెరిగాయి. ము ఖ్యంగా గత మూడేళ్లలో





నీటికుంటలు అధికంగా తవ్వ డంతో నీటి నిల్వలు అంతరించపోకుండా సోలార్ పంపులు వేయడం వల్ల ప్రకృతి సిద్ధంగా నీటి నిల్వలు పెరిగాయి. దీంతో వన్య ప్రాణుల దాహార్తి పూర్తిస్థాయిలో తీరే విధంగా అటవీ ప్రాంతంలో నీటి నిల్వలు పెరిగాయి. కవ్వాల అటవీ ప్రాంతంలో నీరు దొరకక వన్యప్రాణులు మృత్యువాత పడడంతో గతంలో వాగులు వంకల్లో బావులు తవ్వేవారు. వాటికి భిన్నంగా రెండు సంవత్సరాలుగా కంపా నిధులతో పల్లపు ప్రాంతాలను ఎంచుకుని విస్తారంగా నీటి కుంటలను లోతట్టు ప్రాంతాల వద్ద ఏర్పాటు చేయడంతో వర్షాకాలంలో కురిసిన నీరు చేరడమే కాకుండా కడెం ప్రధాన కెనాల్‌కు అనుసంధానంగా కొన్ని చెక్ డ్యాంలతో పాటు నీటికుంటలు ఏర్పాటు చేశారు. దీంతో కాలంతో సం బంధం లేకుండా నీరు పుష్కలంగా ఉండేలా చర్యలు చేపట్టారు. దీనికి తోడు నీటి కుంటల వద్ద సోలార్ పంపులు ఏర్పాటు చేయడం వల్ల 24 గంటల పాటు సోలార్‌తో నడిచే పంపుల ద్వారా నీరు బయటకు రావడంతో వన్యప్రాణుల దాహార్తి తీరుతుంది. వన్య ప్రాణుల దాహార్తి తీర్చడం మరో పరీక్షగా ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా మ్యాప్‌ను రూపొందించారు. మ్యాప్ ఆధారంగా .నీటి లభ్యత ప్రాంతలను ఎంచుకుని గడ్డి క్షేత్రాలను ఏర్పాటు చేశారు. దీంతో శాకాహార జంతువులకు ఆహారం (గడ్డి, నీరు) లభించే ప్రాంతాలను ఎంచుకునే విధంగా తయారు చేశారు. దీంతో ఏ ప్రాంతంలో పచ్చి గడ్డి దొరుకుతుందో అదే ప్రాంతంలో నీరు లభించడంతో వన్య ప్రాణులు గ్రామాల్లోకి రావడం తక్కువైంది. ఈ వేసవిలో నీటి కోసం 80 సాసర్‌వెల్స్ ఏర్పాటు చేయగా 130 నీటి కుంటలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 80 కుంటల వద్ద సోలార్ పంపులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కవ్వాల అభయారణ్యంలో వేసవి వస్తుందనగానే వన్య ప్రాణుల దాహార్తి తీర్చడం, కార్చిచ్చు నుంచి అడవిని కాపా డుకోవడం అటవీ శాఖ అధికారుల ముందున్న పరీక్షలు. ఈ నేపథ్యంలో అటవీ అధికారులు కార్చిచ్చు బారిన పడకుండా నాలుగు సంవత్సరాలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక మిషనరీతో ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయడం, దీంతో పాటు పశువులను అడవిలోకి రానివ్వకుండా చూడడంతో కార్చిచ్చును పూర్తిస్థాయిలో విధంగా అభివృద్ధి చేశారు. దీంతో పాటు ఏ అటవీ ప్రాంతంలో కార్చిచ్చు మొదలైందో దానిని శాటిలైట్ ద్వారా అనుసంధానం చేసి బీట్ అధికారితో పటు ఉన్నతాధికా రులకు మెస్సెజ్ వచ్చేలా చర్యలు చేపట్టారు. దీంతో కార్చి చ్చు ఉన్న ప్రాంతానికి అధికారులు త్వరగా చేరుకుని ఆర్పివేస్తున్నారు. కవ్వాల టైగర్ జోన్‌లో గతంలో పదుల సంఖ్యలో దాహా ర్తి తీర్చుకునేందుకు వచ్చి వన్య ప్రాణులు మృత్యువాత పడేవి. ఇప్పుడు వన్య ప్రాణుల మృత్యువాత 98 శాతం తగ్గిందని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఈ యేడు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. భూగర్భ జలాలన్నీ అడుగంటి పోయే పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

సిరిసిల్ల : జూనియర్ కార్యదర్శుల ప్రొబిషన్ కాలం ఈ నెల 11వ తేదీతో పూర్తయిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని లేకుంటే ఈ నెల 28వ తేదీ నుంచి సమ్మె చేయనున్నట్లు తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్‌తోపాటు జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జడ్పీ సీఈవో గౌతంరెడ్డిలను కలిసి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ జూనియర్ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయడంతో పాటు గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలన్నారు. 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీకాంత్, సిద్దుల శ్రీనివాస్,బూస మల్లిఖార్జున్, గుజ్జె వాణి, ఉన్నారు.

# కార్మికుల పిల్లలకు చేయూత

మెట్‌పల్లి:కార్మికుల పిల్లల చదువుకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా విద్యాప్రోత్సాహకం కింద ఉపకార వేతనాలు మంజూరు చేస్తోంది. ఇందులో భాగంగా 2022-23 విద్యా సంవత్సరానికి ఉపకార వేతనాలు అందించడానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ నెల 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. విద్యార్థులు నేరుగా కార్మికశాఖ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. పదోతరగతి, ఐటీఐ చదువుతున్న విద్యార్థులకు రూ.1000, పాలిటెక్నిక్ రూ.1500, ఇంజినీరింగ్, మెడిసిన్, న్యాయవిద్య, బీఎస్సీ(అగ్రికల్చర్) రూ.2000, బీఎస్సీ(హార్టికల్చర్), బి.ఎ.ఎం.ఎస్, బి.డి.ఎస్, డి.ఎం.ఎల్.టి, ఎం.ఎల్.టి, బి.వి.ఎస్.సి, బి.ఫార్మసి, బి.సి.ఎ, ఎం.సి.ఎ, బి.బి.ఎ, ఎం.బి.ఎ, డి.హెచ్.ఎం.ఎస్ చదువుతున్న విద్యార్థులకు రూ.2000 వంతున ఉపకారవేతనం అందిస్తారు. వికలాంగులైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.4000 వంతున మంజూరు చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా పొందుతున్న ఉపకార వేతనాలతో అదనంగా కార్మిక సంక్షేమ మండలి నుంచి పొందవచ్చు. దుకాణాలు, సంస్థలు, కర్మాగారాలు, మోటారు రవాణా సంస్థలు, సహకారం సంఘాలు, ధర్మాదాయ ఇతర ట్రస్టుల్లో పనిచేస్తూ కార్మిక సంక్షేమ నిధికి జమచేసే కార్మికుల పిల్లలు ఉపకార వేతనాలు పొందడానికి అర్హులు. కార్మికుని నెల వేతనం రూ.16 వేలు మించరాదు. ఈ పథకంపై కార్మికులు, వారి పిల్లల్లో అవగాహన కరవైంది. గతేడాది జిల్లాలో ఒక్క విద్యార్థి కూడా



దరఖాస్తు చేసుకోలేదని అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో వందలాది మంది విద్యార్థులు ఆయా కోర్సుల్లో చదువుతున్నా పథకంపై అవగాహనలేక ఉపకార వేతనం పొందలేక పోతున్నారు. అధికారులు చొరవ చూపక పోవడంతో విద్యార్థులు ఉపకార వేతనాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ ఏడాదైనా అధికారులు దృష్టి సారించి చైతన్యం కల్పించి అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనం అందేలా చూడాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది ప్రత్యేక దృష్టి సారిస్తాం. విద్యాప్రోత్సాహక పథకంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపల్స్, యాజమాన్యాలు విద్యార్థులు ఉపకార వేతనం పొందేలా చొరవ చూపాలి.


# దుకాణం దూరం.. రేషన్ భారం

ఆసిఫాబాద్ :వీరు రేషన్ బియ్యం కోసం 3 నుంచి 4 కిలో మీటర్ల దూరంలోని గంభీరావుపేట గ్రామంలోని దుకాణానికి వెళుతున్నారు. ఏదులపాడులో కొత్తగా రేషన్ దుకాణం మంజూరైనా ఏర్పాటు చేయలేదు. లబ్ధిదారులు వ్యయప్రయాసలకు గురవుతున్నట్లు వాపోతున్నారు. పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన పంచాయతీల్లో కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. కొత్త దుకాణాలు మంజూరైనా ఏర్పాటు చేయకపోవడంతో కొన్ని గ్రామాల్లోని రేషన్ లబ్ధిదారులు కి.మీ. దూరం వెళ్లి వ్యయప్రయాసలకు గురవుతున్నారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. సరైన రోడ్డు సౌకర్యాలు లేక వర్షాకాలంలో వీరి బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. జిల్లాలో 335 పంచాయతీలకు గాను 301 చోట్ల రేషన్ దుకాణాలు ఉన్నాయి. వాటిలో కొత్తగా మంజూరు చేసిన 35 రేషన్ దుకాణాల్లో ఇప్పటి వరకు 22 ప్రారంభించారు. ఇంకా 13 దుకాణాలు ప్రారంభం కావాల్సి ఉంది. ఇక్కడ సంబంధిత మండలాల తహసీల్దార్లు డీలర్లను నియమించకపోవడం లబ్ధిదారులకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ఇవే కాకుండా కొత్తగా పంచాయతీలుగా ఏర్పడ్డ కొన్ని గ్రామాల ప్రజలు సైతం రేషన్ దుకాణాల ఏర్పాటు కోసం ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. వాస్తవానికి రేషన్ డీలర్ల భర్తీ పరీక్ష నిర్వహించి ఎంపిక చేయాలి. కానీ జిల్లాలో ఈ విధానం సక్రమంగా అమలు కావడం లేదు. 2021 ఆగస్టు 17న ఆసిఫాబాద్ డివిజన్‌లోని 18 రేషన్ డీలర్ల ఖాళీల కోసం పరీక్ష నిర్వహించారు. వాటిలో 12 మందిని భర్తీ చేయగా ఆరు దుకాణాలను తాత్కాలిక డీలర్లు నడుపుతున్నారు. కాగజ్‌నగర్ డివిజన్‌లోని 29 ఖాళీలకు పరీక్ష నిర్వహించలేదు. అప్పుడు జిల్లాలో



రేషన్ దుకాణాల సంఖ్య 279. ప్రస్తుతం వాటి సంఖ్య 301కి చేరింది. వీటిలో సుమారు 75 దుకాణాలకు సంబంధించి ఇన్‌ఛార్జిలు, కొన్నిచోట్ల ఒకడీలర్ రెండుదుకాణాలు నిర్వహిస్తున్నారు. దీంతో నిర్వహణ గాడితప్పుతోంది. చాలా చోట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు తమకు నచ్చిన వారికే తాత్కాలిక విధానంలో అప్పగిస్తుండటంతో చాలాచోట్ల రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడ, ఈదులవాడ, ఇప్పల్‌నవెగాం, మాలన్‌గొంది, కౌటగూడ, అప్పపెల్లిలో వాంకిడి మండలం రాంనగర్, చౌపన్‌గూడ, ఘాట్‌జన్‌గాం, ఇంధాని, బెజ్జూర్ మండలం గోల్కొండ, బొగుడగూడ, ఊట్‌సారంగపల్లి, తిర్యాణి మండలంఏదులపాడ్, జైనూర్ మండలం చింతకర్రలో కొత్త రేషన్ దుకాణాలు మంజూరైనా డీలర్ల నియామకం కాలేదు. ఈ గ్రామాల లబ్ధిదారులు సమీపంలోని సుమారు 3 నుంచి 5 కి.మీ. దూరంలోని గ్రామాలకు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు.

# గూడు కట్టుకుంటున్న అక్రమాలు



తాండూరు:పోచంపల్లిలో సీలింగ్ భూమిలో చేపట్టిన నిర్మాణాలు బెల్లంపల్లి ఏరియాలోని మంచిర్యాల, కుమురం భీం జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మూతపడిన గోలేటి1, 1ఏ, 2 బొగ్గు బావులను కలుపుకొని గోలేటి ఉపరితల గని ఏర్పాటుకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ముగిసింది. త్వరలోనే ఓబీ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో తాండూరు మండల పరిధిలో గతంలో మూసేసిన ఎంవీకే 1, 2, 3, 5, 6 బొగ్గు బావులన్నింటినీ కలిపి మహావీర్‌ఖని ఓపెన్‌కాస్టు చేసేందుకు సింగరేణి యాజమాన్యం సమాయాత్తమవుతోంది. భవిష్యత్తులో రెండు ఉపరితల గనుల ద్వారా సుమారు 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే అదనుగా భావిస్తున్న కొంత మంది అక్రమార్కులు పరిహారం గూళ్లకు తెరతీశారు. గని ఏర్పాటయ్యే ప్రాంతాల్లో సీలింగ్, ఇతరత్రా భూములు కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. కొత్త ఉపరితల గని ఏర్పాటు నేపథ్యంలో తాండూరు మండల పరిధిలో మూతపడిన గనులకు సమీపంలోని ఎంవీకే 5ఇంక్లైన్, కొత్తగూడెం, ఎంవీకే 3ఇంక్లైన్, పోచంపల్లి, నీలయపల్లి, ఒడ్డెర కాలనీ, మాదారం టౌన్‌షిప్, పెగడపల్లి గ్రామాలు ముంపునకు గురవనున్నాయి. ఈ గ్రామాలే కేంద్రంగా పరిహారపు గూళ్ల నిర్మాణాల దందా మొదలైంది. మహావీర్‌ఖని ఉపరితల గని ఏర్పాటు కానుండటంతో మాదారం, 3ఇంక్లైన్, నీలయ్యాపల్లి, కొత్తపల్లి గ్రామ పంచాయతీల పరిధుల్లో సుమారు 100వరకు పరిహారపు గృహాలు వెలిశాయి. కొంత మంది ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆ ప్రాంతాల్లోని సీలింగ్, ఇతర భూములను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసి ఆశావహులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. మరికొందరైతే పరిహారపు గూళ్ల నిర్మాణంతో పాటు ఇంటి అనుమతులు తామే చూసుకుంటామని చెప్పి ప్లాట్లు విక్రయించి ఇళ్లు నిర్మించారు. మాదారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 15లోని సీలింగ్ భూమిలో నిర్మించిన కొన్ని నివాసాలకు పాత పంచాయతీ పేరు మీద ఇంటి నెంబర్లు తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అందులో ఇద్దరు ప్రజాప్రతినిధులు, మరో ఇద్దరు నాయకులు చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. ఆయా గ్రామ పంచాయతీ అధికారులు ఈ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్లయితే అనర్హులు కూడా పరిహారం పొందేందుకు మార్గం సుగమమం చేసినట్టవుతుంది. రెవెన్యూ, పంచాయతీ అధికారులు ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, నిర్మాణాల తీరుపై వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. కొన్ని గ్రామాల్లో నిర్మాణాలు చేపడితే వెంటనే హెచ్చరిక బోర్డులు పాతించి నిర్మాణాలు కూల్చేయిస్తున్నారు. కానీ మరి కొన్ని ప్రాంతాల్లో అందుకు విరుద్ధంగా ఉంది. ఉపరితల గని ఏర్పాటయ్యే గ్రామాల్లో ఇప్పటికే అనుమతి లేకుండా సుమారు 100 నిర్మాణాలు పూర్తయ్యాయి. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు వాటివైపు కన్నెత్తి చూడటం లేదు.

# మున్సిపల్ చిట్టా.. వివాదాల పుట్ట



నిర్మల్: 2021 డిసెంబరులో మున్సిపల్‌లో పీహెచ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయ్యింది. చాలామందికి కాల్‌లెటర్లు పంపించారు. నామమాత్రంగా ముఖాముఖి, ధ్రువపత్రాల పరిశీలన చేపట్టిన అధికారులు తాము ముందుగానే ఎంపికచేసిన 44 మందికి ఉద్యోగాలు కట్టబెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందులో బల్దియాకు చెందిన కీలకనేత కుటుంబసభ్యులు సహా అధికార పార్టీ నేతల బంధువులకు ప్రాధాన్యం కల్పించడం గమనార్హం. పలు పార్టీలు, ఇతర ఉద్యోగార్థుల ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. విషయం తీవ్రమవడంతో విచారణ జరిపిస్తానని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి ముషారఫ్ అలీ ఫారుఖీ హామీ ఇచ్చారు. వరుస ఆందోళనలు, వివాదాల నడుమ ఉద్యోగ నియామక ప్రక్రియను గత సంవత్సరం జులై 15నే రద్దు చేసినట్లు పాలనాధికారి ప్రకటించి, మున్సిపల్ కార్యాలయంలో నవంబరులో ఉత్తర్వులను ప్రదర్శించారు. పాత తేదీతో నోటీసులు ఏర్పాటుచేయడంపై స్థానికంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. గత నవంబరులో ఆదిలాబాద్‌లో జరిగిన డిపార్ట్‌మెంటల్ పరీక్షకు నిర్మల్ మున్సిపల్‌లో పనిచేస్తున్న 14 మంది హాజరైనట్లు తెలుస్తోంది. వీటి ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. ఇందులో 13 మంది ఫెయిలవ్వగా, ఒకరు పాసైనట్లుగా సమాచారం. ఆయాశాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రమే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు రాసే అవకాశం ఉంటుంది. నిర్మల్ బల్దియా పరిధిలో పరీక్షకు హాజరైనవారిలో పొరుగుసేవల సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా గతంలో జరిగిన పీహెచ్ ఉద్యోగాల భర్తీలో స్థానం దక్కించుకున్నవారని, ఆ ఉద్యోగ నియామక ప్రక్రియనే రద్దుచేశాక వీరు పరీక్షకు ఎలా హాజరయ్యారనేది సందేహాస్పదం. ఉద్యోగుల ఐడీ లేకుండా పరీక్ష రాసే అవకాశం లేదు. అయినా.. వీరు పరీక్ష రాయగలిగారంటే ఉద్యోగులకు ఐడీలు ఇచ్చారా, ఇస్తే ఎలా ఇచ్చారు? నియామక ప్రక్రియను రద్దుచేసిన అధికారులు ఇప్పుడు పరీక్ష పాసైన వారిని ఏం చేస్తారు లాంటి ప్రశ్నలు స్థానికులను అయోమయానికి గురిచేస్తున్నాయి. వివాదం సద్దుమణిగితే తిరిగి నియామకం చేపట్టాలని భావించారో ఏమో.. మొత్తానికి ఆందోళనల సమయంలో ఉద్యోగాల భర్తీ ఇంకా పూర్తి కాలేదని, ఎవరూ ఆదుర్దా చెందవద్దంటూ బల్దియా నాయకులు, అధికారులు అందరినీ మభ్యపెట్టేందుకు ప్రయత్నించారు. ఖజానాశాఖ నుంచి అప్పటికే ఐడీలు కేటాయించిన విషయమూ నిర్ధరణ చేయలేదు. కానీ.. ఇప్పుడు నియామక ప్రక్రియ రద్దు కన్నా ముందే ఐడీలు కేటాయించామని పేర్కొంటుండటం గమనార్హం. నియామక ప్రక్రియ రద్దు చేస్తున్నట్లు పాలనాధికారి ప్రకటించిన నోటిఫికేషన్ కన్నా ముందే ఐడీలు కేటాయించడంతో వారంతా డిపార్ట్‌మెంటల్ టెస్ట్‌కు దరఖాస్తు చేసి పరీక్షకు హాజరయ్యారు. ఈ ఐడీలను రద్దుచేయాలని ఇప్పటికే ఖజానాశాఖ అధికారులకు సూచించాం. ఉన్నతాధికారులకు సైతం ఇదే విషయమై సమాచారం అందించాం. అప్పటి నియామకంలో ఉద్యోగాలు పొందినవారికి కేటాయించిన ఐడీలన్నీ రద్దవుతాయి. దీనివల్ల పరీక్ష రాసినవారికి, పాసైనవారికి ఎలాంటి ప్రయోజనం కలగదు.


# వరద తట్టుకునేలా వంతెనల నిర్మాణం..

కడెం, :ఎన్నోఏళ్ల కల ఫలించేలా నిర్మించిన, నిర్మిస్తున్న వంతెనలు గతేడాది జులైలో వచ్చిన భారీ వరదలకు కొట్టుకుపోవడంతో నిర్మాణంలో డొల్లతనం బయటపడగా వాటిని మార్పుచేసి(రీడిజైన్) నిర్మించేందుకు సర్వేలు చేపట్టారు. కడెం మండలం గంగాపూర్, రాణిగూడ, కొర్రతండా పంచాయతీలకు వెళ్లేందుకు ఉపకరించేలా కడెం నదిపై నిర్మిస్తున్న వంతెన ఒకస్లాబు కొట్టుకుపోయింది. పెంబి మండలంలోని ఆరు పంచాయతీలకు రవాణా వసతి మెరుగుపరిచే పస్పుల వంతెన సైతం వరదలకు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఇక్కడా డిజైన్‌ను మార్చి వంతెన నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. దశాబ్దాలుగా రహదారి వసతిలేక ఇబ్బందులు పడుతున్న గిరిజనం కోరికతీరేలా రెండేళ్లక్రితం కడెం మండలం గంగాపూర్ వంతెన నిర్మాణం ప్రారంభించారు. కడెం ఎగువన సోమవార్‌పేట సమీపంలో రూ.పది కోట్లతో దీన్ని చేపట్టారు. అయితే అక్కడ ఎక్కువనీరు నిల్వ ఉండడంతో నిర్మాణం ఆలస్యమైంది. కొన్నిపిల్లర్లు నిర్మించి రెండు స్లాబు బిల్లలు వేశారు. గత జులైలో వచ్చిన భారీ వరదల ధాటికి ఒకస్లాబు బిల్ల కొట్టుకుపోయింది. దీంతో ముന్ముందు ఎప్పటికైనా వరదలతో వంతెనకు ముప్పేనని గంగాపూర్ వాసులు ఈవంతెన ఎత్తుపెంచాలని, అక్కడకాకుండా కొంత కిందిభాగంలో నిర్మించాలని ఎమ్మెల్యే రేఖానాయక్ దృష్టికి, పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసికెళ్లారు. రాష్ట్ర మంత్రులనూ కలిసి విన్నవించారు. ఫలితంగా వంతెనను అక్కడకాకుండా దిగువన నిర్మించాలని, రూ.15కోట్లతో మరోచోట ఎత్తుగా వంతెనను పకడ్బందీగా నిర్మించాలని ఉన్నతాధికారులు సర్వే చేస్తున్నారు. ఇటీవలే ఈఎన్‌సీ(ఇంజినీర్ ఇన్‌చీఫ్) సైతం వచ్చి పరిశీలించారు. కిందిప్రాంతంలో అయితేనే వేగంగా పనులు పూర్తిచేయవచ్చని భావిస్తున్నారు. అయితే త్వరగా పనులు చేపడితేనే గిరిజన గ్రామాలకు రహదారివసతి మెరుగుపడి బాహ్యప్రపంచంతో మంచి సంబంధాలేర్పడుతాయి. లేదంటే నాటుపడవలపై నదిదాటి ప్రమాదకరంగా



ప్రయాణం చేయాల్సివస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. పెంబి మండలంలోని ఆరు గిరిజన పంచాయతీల ప్రజలకు వారధిగా ఉపయోగపడిన పస్పుల వంతెన రెండేళ్లు గడవకముందే వరదలకు కొట్టుకుపోవడంతో ప్రజలకు ఇబ్బందులు మళ్లీ మొదలయ్యాయి. కడెం నదిపై వచ్చేవరదను సరిగా అంచనావేయకుండా తక్కువ ఎత్తులో వంతెనను నిర్మించడంతో వచ్చిన భారీ వరదకు పైస్లాబు మొత్తం కొట్టుకుపోయి పిల్లర్లు మిగిలాయి. దీంతో అవతలివైపు ఉన్న గిరిజనగ్రామాల ప్రజలు ఇపుడు మళ్లీ వాగులోంచి కాలినడకన వెళ్లాల్సి వస్తోంది. ఈ వంతెననూ రీడిజైన్ చేసి నిర్మించేందుకు ప్రభుత్వం రూ.5.4 కోట్లు మంజూరు చేసింది. టెండరు సైతం పిలిచారు. కొట్టుకుపోగా మిగిలిన పిల్లర్లపై వేసే స్లాబుకు లాక్ సిస్టంలాంటి సాంకేతికను ఉపయోగించి దానిపైనే మళ్లీ స్లాబువేసి నిర్మిస్తారు. ఒకవేళ మళ్లీ అంతటి భారీ వరదలు వచ్చినా వంతెన నీటమునుగుతుందికాని కొట్టుకుపోకుండా డిజైనుమార్చి నిర్మించనున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఈ నిర్మాణం త్వరగా పూర్తయితేనే వర్షాకాలం రాకపోకలకు ఇబ్బందులు తప్పుతాయి.

# స్థలాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం



గద్వాల :ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి జీవో నెం.58, 59 కింద క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం మరోసారి అవ కాశం కల్పించింది. ఈ మేరకుసీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరడంతోపాటు అర్హులైన పేదలు ఆయా స్థలాలు క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం దక్కుతుంది. క్షేత్రస్థాయిలో సరైన ప్రచారం జరగకపోవడంతో తక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయనే వాదనలున్నాయి. మరోవైపు తాము అక్రమించుకున్న స్థలం బహిర్గతం అవుతుందనే ఉద్దేశంతో దరఖాస్తులు చేసుకోవడానికి ఇష్టపడనివారు కొందరైతే, ఆక్రమించుకున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే భయంతో మరి కొంత మంది దరఖాస్తులు చేసుకోలేదని అప్పట్లోనే రెవెన్యూవర్గాలు అభిప్రాయపడ్డాయి. గతంలో ఇలా.. : జీవో నెం.58, 59 కింద క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునేందుకు 2022 మార్చి 31 వరకు అవకాశం కల్పించారు. ఉమ్మడి జిల్లాలో జీవో నెం. 58 కింద 2,820 దరఖాస్తులు వచ్చాయి. జీవో నెం.59 కింద మహబూబ్‌నగర్‌లో 90, గద్వాలలో 104 దరఖాస్తులు వచ్చాయి. మిగిలిన జిల్లాలో దరఖాస్తులపై స్పష్టత రావడం లేదు. దరఖాస్తుదారు వివరాలతో గత జులైలో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందిం చాయి. ఇందులో జీవో నెం.58 కింద మాత్రమే అధికారులు అర్హులను గుర్తించారు. జీవో నెం.59 కింద 90 శాతం దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. గద్వాల జిల్లాలో ఈ జీవో కింద వచ్చిన 103 దరఖాస్తుల్లో ఒక్కదాన్ని కూడా అధికారులు పరిగణనలోకి తీసుకోలేదు. గత జులైలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించారు. ఎమ్మెల్యేలతో పట్టాలు పంపిణీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ప్రభుత్వం మరోసారి దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 2015లో జారీ చేసిన జీవో నెం. 58, 59 సక్రమంగా అమలు కాలేదని విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా 2022 ఫిబ్రవరిలో జీవో నెం. 58, 59లకు అనుబంధంగా జీవో నెం. 14ను జారీ చేసింది. దీని ప్రకారం 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఉన్నట్లు ఆధారాలు సమర్పించిన వారి స్థలాలను క్రమబద్ధీకరణ చేస్తారు. 125 చదరపు గజాల స్థలం వరకు ఎలాంటి రుం వసూలు చేయకుండా ప్రభుత్వమే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తుంది. 125 చదరపు గజాల కంటే ఎక్కువగా ఉంటే స్థానికంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ధరలు చెల్లిస్తే క్రమబద్ధీరకరణ పూర్తి చేసి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తారు. రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం మేరకు క్రమబద్ధీరకరణకు మరో అవకాశం కల్పించారు. క్రమబద్ధీకరణకు గడు వు, మార్గదర్శకాలు విడుదలయ్యేంత వరకు స్పష్టత రాదు. అన్ని జిల్లాలో దరఖాస్తులు పెరిగే అవకాశాలు ఉంటాయి.

# అంబులెన్సున్నా ప్రైవేటు వాహనమే దిక్కు




భైంసా : ప్రాణాపాయంలో ఉన్న రోగులను తరలించేందుకు ఉపయోగించే అంబులెన్సు చోదకుడు అందుబాటులో లేకపోవడంతో రోగి బంధువులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత్యతరం లేక ప్రైవేటు అంబులెన్స్‌ను ఉపయోగించుకున్న ఘటన భైంసాలో చోటుచేసుకుంది. భైంసా సమీపంలో చోటుచేసుకున్న ఓ రోడ్డు ప్రమాదంలో లక్ష్మణ్‌గౌడ్ అనే వ్యక్తి తీవ్రగాయాపాలుకాగా 108 వాహన సిబ్బంది తక్షణం స్పందించి భైంసా ప్రాంతీయాసుపత్రిలో చేర్పించారు. తలకు తీవ్రగాయాలై అపస్మారకస్థితిలో ఉన్న అతడికి విధి నిర్వహణలో ఉన్న డా.అనిల్ జాదవ్ వైద్యం అందించారు. అయితే అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో నిజామాబాద్ తీసుకెళ్లమని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో ప్రభుత్వ ఆసుపత్రి అంబులెన్స్ అందుబాటులో ఉన్నా సంబంధిత చోదకుడి జాడ కనిపించలేదు. వైద్యుడు, సిబ్బంది, చూశారు. రోగి పరిస్థితి మరింత దిగజారడంతో గత్యంతరం లేక క్షతగాత్రుడి బంధువుల లక్ష్మణ్‌గౌడ్‌ను ప్రైవేటు అంబులెన్స్‌లో నిజామాబాద్ తరలించారు.
ఈ విషయమై సంబంధిత వాహన చోదకుడు సుభాష్‌ను చరవాణిలో వివరణ కోరగా తాను అసుపత్రిలోలోనే ఉన్నానని, అంబులెన్స్ వద్ద కూర్చున్నానని, తనకు ఎవరూ చెప్పలేదని, భోజనానికి వెళ్లానని ఇలా పలు రకాల సమాధానం చెప్పడం గమనార్హం.

# ఇరువర్గాల పోరు.. మురుగుతో బేజారు

అనంతపురం:అనంతపురం గ్రామీణం ఉప్పరపల్లి గ్రామంలో ఇరువర్గాల పోరులో మురుగుకాలువ సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలోని బీసీ కాలనీలో సుమారు 500 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఈ కాలనీలోని ఇళ్లనుంచి వచ్చే మురుగు పసలూరు గ్రామానికి వెళ్లే దారిలోని మట్టికాలువ ద్వారా కొందరు వైకాపాకు చెందిన వారి పొలాల నుంచి వెళ్లేది. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగాయని, పంట పొలాలు నాశనమవుతున్నాయని.. కాలువలో మట్టి వేసి మురుగు రాకుండా వీరు అడ్డుకట్ట వేశారు. వైకాపాకు చెందిన వారి ఇళ్లనుంచి వచ్చే మురుగు బీసీ కాలనీలోని కాలువ ద్వారా వెళ్తుంది. దీంతో ఆ కాలనీవాసులు అటువైపు నుంచి మురుగు రాకుండా కాలువలో మట్టి వేశారు. ఇరువర్గాల పోరులో కాలనీలో దుర్గంధం నెలకొంది. ఇటీవల గ్రామస్థులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా తహసీల్దారు శ్రీధర్‌మూర్తి వెళ్లి పసులూరుకు వెళ్లే దారిలో కాలువలో వేసిన మట్టిని తొలగించారు. పొలాల యజమానులు కోర్టు నుంచి స్టే తెచ్చుకుని, కాలువల్లో మట్టివేశారని గ్రామస్థులు తెలిపారు. మా కాలనీలోని మురుగు గ్రామ పరిసరాల నుంచి వెళ్లే కాలువ ద్వారా పొలాలకు పారేది. కొంతకాలంగా వెళ్లేందుకు వీలులేకుండా మట్టి వేయడంతో బీసీ కాలనీమొత్తం మురుగుతో నిండింది. దోమలు, విషపురుగులు పెరిగాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**